# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 17, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## హరితహారంలో నాటిన ప్రతి మొక్క సంరక్షింపబడాలి



2లో...

# బంద్ ప్రశాంతం




- కార్పొరేట్ శక్తులకు అండగా కేంద్ర ప్రభుత్వం
- రైతులను కూలీలుగా మార్చే కుట్రలో మోడీ ప్రభుత్వం
- మతోన్మాద రాజకీయ కుట్రలను పెంచి పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త: దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నుంచి బస్టాండ్ వరకు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ నిర్వహించారు. ఇందులో ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు, టిఎన్‌టియుసి, ఎఐఎఫ్‌టియు సంఘాల జిల్లా నాయకులు, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా కార్మిక చట్టాలు, హక్కులు, సౌకార్యలు నిర్వీర్యం అవుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కావడం మూలంగా రిజర్వేషన్లు రద్దు అవుతున్నాయని, పేద ప్రజలకు అందే సంక్షేమం, సబ్సిడీలు కనుమరుగు అవుతున్నాయని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం మూలంగా రైతులను కూలీలుగా మార్చే వ్యవస్థ దాపురిస్తుందని అన్నారు.

2 లో..

## సింగరేణిలో సార్వత్రిక సమ్మె జీరో

- నిరసనలకే పరిమితమైన జాతీయ కార్మిక సంఘాలు
- నామమాత్రంగానే కార్మికుల నిరసనలు, ధర్నాలు

గోదావరిఖని, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ విధానాలను, నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు జాతీయ స్థాయిలో దేశ వ్యాప్త గ్రామీణ బంద్ పేరుతో ఇచ్చిన బంద్ పిలుపు గోదావరిఖని ప్రాంతంలో ప్రభావం కనిపించలేదు.





2 లో..

## రాలుతున్న మామిడి పూత

### ఆందోళనలో మామిడి రైతులు

### జాగ్రత్తలు తీసుకుంటేనే అధిక లాభాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎండనక, వాననక అరుగాలం శ్రమిస్తున్న మామిడి రైతులు ఈ సంవత్సరం మామిడి పూత ఎక్కువ రావడంతో అధిక మొత్తంలో కాపు వస్తుందని సంతోషపడుతున్న తరుణంలో వాతావరణ మార్పులతో పూత రాలడంతో ఆందోళన చెందుతున్నారు.రైతులు మామిడి పూత,పిందె,కాయ దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటే అధిక లాభాలు పొందవచ్చు. జగిత్యాల జిల్లాలో గత సంవత్సరంతో పోలీస్తే దాదాపుగా అన్ని మామిడి తోటలలో పూత బాగా జరిగింది.

# బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

- మంథని మున్సిపల్‌చైర్‌పర్సన్‌పై నెగ్గిన అవిశ్వాసం - అవిశ్వాసంలో పాల్గొన్న 9మంది కౌన్సిలర్లు



మంథని - ప్రభాతవార్త: మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసంపైన శుక్రవారం ఆర్డీవో హనుమనాయక్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అవిశ్వాస తీర్మాణానికి అనుకూలంగా తొమ్మిది మంది కౌన్సిలర్లు చేతులు ఎత్తటంతో అవిశ్వాస తీర్మాణం నెగ్గిందని ఆర్డీవో హనుమనాయక్ ప్రకటించారు.

8లో...

# మంచి నీటి సమస్యకు ప్రణాళిక సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో..

- వేసవి క్షేత్రస్థాయిలో ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : వేసవి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి నీటిని అన్ని గ్రామాలకు నిత్యం సరఫరా చేసేలా పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.



# రాలుతున్న మామిడి పూత

మొదటి పేజీ తరువాయి..

కావున రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు ,చర్యలు పాటించుటకు కొన్ని సూచనలు తెలియజేయడమైంది. ఒక పువ్వు కొమ్మలో సుమారు 2 నుండి 3 వేల పుప్పొలు ఉంటాయి.ఈ పద్దతిలో 99 శాతం మగ పుప్పొలు ఉంటాయి.ఒక పూరెమ్మకు 5 నుండి 6 పిందెలు కడతాయి ఈ 5 నుండి 6 పిందెలలో చివరికి ఒకటి నుండి రెండు పిందెలు మాత్రమే ఎదిగి కాయలుగా మారుతాయి కావున పిందె దశలో ఎక్కువ పిందెలు రాలకుండ కూడా తగు జాగ్రత్తలు వహించాలి.చీడపీడలు ఆశించని తోటలలో కూడా పూత రాలటం సహజం.మగ పుప్పొలు పలదీకరణ చెందని పుప్పొలు రాలిపోతాయి.

**జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం మామిడి తోటలకు ఆశించిన చీడ పీడల వివరములు, వాటి నివారణ**

**పురుగులు : తేనెమంచు పురుగు :**

ఈ పురుగులు గుంపులుగా చేరి లేత ఆకులు, పుష్పగుచ్చాలు, పూలు, పిందెల నుండి రసాన్ని పీలుస్తాయి.దీని వలన పూత,పిందె వాడి రాలిపోతాయి అంతే కాకుండాఈ పురుగులు విసర్జించిన తేనెలాంటి పదార్థంపై మసి కారణమైన శిలీంద్రాలు పెరుగుతాయి దీని వలన ఆకులపై,పూత,కాయలపై నల్లని మసి ఏర్పడుతుంది. తోటలలో కలుపు ఎక్కువగాను,వాతావరణం మబ్బుగా ఉండి,గాలిలో తేమ శాతం ఎక్కువ గాను ఉష్ణోగ్రత అధికంగా ఉంటుంది.ఈ పురుగుల వలన 20 నుండి 100 శాతం వరకు నష్టం వాటిల్లుతుంది.

**నివారణ : 500 లీటర్ల నీటికి**

1) ల్యాండ సైహాలోత్రిన్ థయోమిథాక్సామ్ కాంబినేషన్లో గల పురుగు మందు 250 ఎమ్ఎల్ (అలకాజపాక్,థయో స్టార్ మొదలగు బ్రాండ్లు) హెక్సకోనజోల్ 1 లీటరు , ప్లానోఫిక్స్ 100 ఎమ్ఎల్ చొప్పున కలిపి గాలి ఎక్కువ లేని సమయంలో స్ప్రే చేసుకోవాలి.పూత పూర్తిగా విచ్చుకోకముందే పిచికారీ చేయాలి.పూత బాగా ఉన్నప్పుడు పిచికారీ చేయడం వల్ల పుప్పొడి రాలి పర పరాగ సంపర్కానికి తోడ్పడే కీటకాలు నశిస్తాయి.

**2) ఫ్లవర్ వెబ్బర్ :** ఈ పురుగు లార్వా దశలో వున్నప్పుడు లేత గులాబి రంగులో లేదా తెలుపు రంగులో ఉండి బియ్యం గింజ సైజులో ఉండి పూతకు విపరీతమైన నష్టం కలిగిస్తుంది.పూత అధికంగా రావడం,గుబురుగా ఉండడం వలన ఇవి మూడు అల్లుకొని పూత కాండలోకి వెళ్లి నష్టం కలిగిస్తాయి.

**నివారణకు :** ఫిప్రోనిల్,ఇమిడాక్లోప్రిడ్ కాంబినేషన్లోగల పురుగు మందు 250 గ్రాములు (పోలిస్,లేసెంట,ప్యూవన్లస్త్రర్మొదలగు బ్రాండ్లు) స్ప్రే చేసుకోవాలి.

**3) తామర పురుగులు :** ఈ తామర పురుగులు పుష్పగుచ్చములపై పిందెలపై చర్మం గీకి రసం పీల్చడం వలన వక్క రంగులో చర్మం బీటలు వారి రాతి మంగు ఏర్పడికాయ నాణ్యత పడిపోతుంది.

**నివారణ :** ఈ పురుగుల నివారణకు ల్యాండ సైహాలోత్రిన్ 1 ఎమ్ఎల్ లేదా డైయోమెథోక్సం (ఎక్టారా) 0.5 గ్రాలీటరు నీటికి కలిపి లెల్ల పూత దశలో పిచికారి చేయాలి.లేదా ఎదిగే దశలో పిచికారి చేయాలి.

**4) మసి తెగులు :** ఆకులు,పూత,పిందెలు,కాయల మీద రసం పీల్చే తేనెమంచు పురుగు,పిండినల్లి,తామర పురుగులు ఆశించినప్పుడు అవి విసర్జించిన లేనె లాంటి జిగురు పదార్థంపై శిలీంద్రాలు పెరిగి నల్లని మసి తెగులు వస్తుంది.కాయలు పెరిగే దశలో వచ్చే అకాల వర్షాల వలన ఆకులపైనున్న మసి తెగులు వర్షపునీటి ద్వారా కాయలకు సోకి మసి



మంగుగా మారితుంది,తెగులు సోకిన కాయలపై నల్లని మచ్చలు ఏర్పడి అవిఅమ్మకానికి పనికి రాకుండా పోతాయి.

**నివారణ :** ఆకులపై మసి తెగులు ఉన్నచో 100 లీటర్ల నీటికి 2 కిలోల స్టార్చ్ గంజి పొడి కలిపి పిచికారి చేయాలి.చెట్టు పూమొగ్గ దశలో ఇమిడాక్లోప్రిడ్ 0.5 మిలీ లేదా ఎసిఫేట్ 1 గ్రా,శిలీంద్ర నాశనులు అయిన సాఫ్ 3 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.పూత దశలో థయోమిథాక్సమ్ (ఎక్తా 25 డబ్ల్యుజి ) 500 లీటర్ల నీటికి 250 గ్రా. హెక్సకోనజోల్ 1 లీటర్ చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

5) బూడిద తెగులు (పొడరీ మిల్ట్యూ)

చల్లని రాత్రులు,వేడి పగటి వాతావరణంలో పూత,పిందెపై తెల్లని పొడిలాంటి బూజు ఏర్పడుతుంది.ఈ శిలీంద్రం ఆశించుట వలన పూలు,పిందెలు రాలుతాయి.

**నివారణ :** నీటిలో కరిగే గంధకం (సల్ఫర్) 3 గ్రా. లేదా హెక్సా కనజోల్ 2 మిలీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.కొమ్మల కత్తరింపులు,సమగ్ర ఎరువుల యాజమాన్యం,సిఫారసుల మేరకు సకాలంలో పాటించిన అధిక,నాణ్యమైన దిగుబడి పొందవచ్చును.

**పిందె రాలడం :** పిందె రాలకుండా తగ్గించడానికి 10 లీటర్ల నీటికి 2 ఎమ్ఎల్ ప్లానోఫిక్స్ కలిపి పూరెమ్మలు మొత్తం తడిసేలా పిచికారీ చేసుకోవాలి లేదా 2,4డి 10 పిపిఎం (1 గ్రా 2 4 డి పొడిని 100 లీటర్ల నీటిలో కలిపి ) ద్రావణాన్ని పిచికారీ చేయాలి.

**రైతులు అప్రమత్తంగా ఉండాలి..** దీర్ఘకాల,ఆకాల వర్షాలతో మామిడి తోటలకు పురుగులు వస్తాయి.తోటలను తీవ్రంగా నష్టపరుస్తాయి. రోజురోజుకు వీటి ఉధృతి ఎక్కువ ఉంటుంది.మామిడితోటల్లో చేపట్టే యాజమాన్య లోపం విధానాన్ని బట్టి తామర పురుగులు,తేనెమంచు పురుగులు,ఆకుజల్లెడ గూడు పురుగులు ఆశిస్తే తీరని నష్ట జరుగుతుంది.రైతులు తమ తోటలలో ప్రస్తుతం ఉన్నటువంటి చీడపీడలను గుర్తించిపై మందును పిచికారీ చేసుకోవాల్సి ఒదిగా తెలియజేయనైనది.

**మామిడి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**ప్రతాప్ సింగ్,ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి,జగిత్యాల జిల్లా**

జగిత్యాల జిల్లాలో ఈ సంవత్సరం మామిడి పూత ఎక్కువగా వచ్చిందని వాతావరణ పరిస్థితుల కారణంగా తేనెమంచు సోకడంతో పూత రాలుతున్నదని రైతులు ముందు జాగ్రత్తగా పైన తెలిపిన మందులు పిచికారీ చేయాలని అప్పుడే మామిడికాయ ఎక్కువగా రావడంతో పాటు అధిక లాభాలు పొందవచ్చునని పేర్కొన్నారు.

# మంచి నీటి సమస్యకు ప్రణాళిక సిద్ధం చేయండి

మొదటి పేజీ తరువాయి..



శుక్రవారం సమీకృత కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తాగు నీటి సరపరా పారిశుద్ధ్య నిర్వహణ ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చేయాలని అన్నారు. పక్కా ప్రణాళికతో ప్రతి గ్రామంలో నీటి సరఫరా అంతరాయం లేకండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పైప్ లైన్ లీకేజ్ కనెక్షన్ ఇవ్వకపోవడం వంటి సమస్యలు ఏమైన ఉంటే గుర్తించాలన్నారు.చిన్న చిన్న సమస్యలు ఉంటే స్థానికంగా పరిష్కరించాలని సూచించారు.వేసవిలో ఎక్కడా తాగు నీటి సమస్యలు రాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బోర్ ద్వారా నీటిని అందించవద్దని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు 100శాతం పన్నులు వసూలు చేయాలని అన్నారు.పంచాయితి పరిధిలో నూతన భవాలనాల నిర్మాణానికి చేసుకున్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వ స్థలాలు ఆక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

**ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి...** ఉపాధి హామి పనులు చేసే కూలీలకు సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పని చేసే చోట తాగు నీరు ఓఆర్ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బంది ఉండాలని తెలిపారు. కూలీలకు 100 రోజులు పని కల్పించాలని వేతనాలు వచ్చేలా చూడాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అదనపు కలెక్టర్ గౌతమి, సీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి,డిపివో వీర బుచ్చయ్య, విజయ్ జానకి తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ప్రశాంతం

మొదటి పేజీ తరువాయి..




ధరల పెరుగుదల, నిరుద్యోగంతో దేశం ప్రమాదంలోకి వెళ్లిందని, నిజమైన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కదారి పట్టించి, మతోన్మాద రాజకీయాలలో తోటి ప్రజలను చీల్చి, మళ్లీ ఎన్నికల్లో గెలవాలని దుర్బుద్ధితో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఇలాంటి నియంతృత్వ ప్రభుత్వాన్ని ఓడించితేనే ఈ దేశంలో కార్మికులకు, రైతులకు, కూలీలకు, మహిళలకు, యువతకు, అణగారిన వర్గాలకు రక్షణ ఉంటుందని, అందుకే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, దేశాన్ని రక్షించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కదారి సునీల్, ఎరవెల్లి ముత్య౦ రావు, కె.విశ్వనాథ్, బి.అశోక్, సల్ల రవీందర్, రత్న కుమార్, తాండ్ర సదానందం, వై.యాకయ్య, బీమయ్య, ఐ.కృష్ణ, వెంకటస్వామి, బొంకూరి సాగర్, జ్యోతి, సురేష్, ఎండి.కాజా, నరేష్ తదితరులున్నారు.

# సింగరేణిలో సార్వత్రిక సమ్మె జీరో

మొదటి పేజీ తరువాయి..

దాదాపు 20 రోజుల క్రితం సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన ఏఐటియుసి, మెజారిటీ డివిజన్లు గెలుచుకున్న ఐఎన్టియుసి సమ్మె నోటీసులు ఇచ్చి, సమ్మె చేస్తామని ప్రకటించినప్పటికీ తీరా సమయానికి కేవలం నిరసనలకే, ధర్నాలకే పరిమితం అవుతున్నట్లు ప్రకటించాయి. దీంతో కార్మికుల సమ్మె ప్రభావం లేదని యాజమాన్యం ప్రతినిధి తెలిపారు. కేవలం సిఐటియు, హెచ్ఎంఎస్ మాత్రమే కార్మికులు సమ్మెలో పాల్గొనాలని కోరినప్పటికీ స్పందన కనిపించలేదు. కాగా, శుక్రవారం నాడు బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలగలేదని సింగరేణి రామగుండం అధికార ప్రతినిధి తెలిపారు. ఈ సమ్మె ప్రభావంతో ఎలాంటి అరెస్టులు, ఇతర సమస్యలు తలెత్తలేదని పోలీసు వర్గాలు తెలిపాయి.



# హరితహారంలో నాటిన ప్రతి మొక్క సంరక్షింపబడాలి



మొదటి పేజీ తరువాయి..

**- పాలిబ్యాగ్ ఫ్రీ నర్సరీలను తయారు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** హరితహారంలో భాగంగా జిల్లాలోని మున్సిపాలిటీలలో నాటిన ప్రతి మొక్క సంరక్షింపబడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హరితహారం కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో హరితహారం కార్యక్రమం ద్వారా నాటిన ప్రతి మొక్క సంరక్షింపబడాలని, మొక్కలకు జియోట్యాగింగ్ జరపడంతో పాటు వాటికి రీకన్సలేషన్ చేపట్టాలని పేర్కొన్నారు. మొక్కలను అటవీ శాఖ సూచనల మేరకు నాటాలని సూచించారు.

జిల్లాలో పెరిగిన మొక్కలను తొలగించాల్సి వచ్చినట్లయితే సంబంధిత పంచాయతీ సెక్రటరీ, పిఆర్, లోకల్ బాడీస్ అధికారుల అనుమతులను ఆయా ఏజెన్సీలు కచ్చితంగా పొందాలని ఆదేశించారు. ఇంటింటికి వచ్చే మొక్కలలో పూలు, పండ్లు, కూరగాయల మొక్కలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి ఇంటికి అవసరం మేరకే మొక్కలను ఇవ్వడంతో పాటు, ఇచ్చిన మొక్కల సంరక్షణను వారం రోజులకోసారి పర్యవేక్షించాలని తెలిపారు. మల్టిలేయర్, ఇతర మొక్కలకు వాటరింగ్ సక్రమంగా జరగాలని అన్నారు. హోంస్టెడ్ ప్లాంటేషన్ కొరకు ప్రైమరీ బెడ్లలో మొక్కలను పెంచి జూట్ బ్యాగుల ద్వారా ఇంటింటికి అందించాలన్నారు. పైలెట్గా పాలి ఫ్రీ నర్సరీలను తయారు చేయడానికి ప్రణాళికను రూపొందించి ఇంటింటి మొక్కలను ప్లాస్టిక్ రహిత బ్యాగులు, బ్యానర్లు లేకుండా అందించేలా ప్రణాళికను రూపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అటవిశాఖ అధికారి బాలామణి, డిఆర్డిఇఓ శ్రీధర్, డిఎఓ ప్రియదర్శిని, పిడి రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్.. బిజెపి దాడులను ఖండిస్తున్నాం : జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీలు దేశంలో ప్రజాస్వామ్యాన్ని కూనిచేస్తూ.. దాడులకు పాల్పడుతున్నారని, రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా చేవేళ్ళ నియోజకవర్గంలోని జాన్వాడ గ్రామంలో ఇటీవల చర్చిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జనతా దళ్ (సెక్యులర్) జెడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి

వాసు వద్దూరి శుక్రవారం హుజురాబాద్‌లో విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమలులో ఉన్న ప్రతి రాజకీయ పార్టీలో పనిచేస్తున్న శ్రేణులు, సంఘాలు, సంస్థలు గుర్తుంచుకోవాలని మనువాదానికి తావివ్వకూడదని, వాసు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆర్ఎస్ఎస్, బిజెపి మూకలు జాన్వాడ గ్రామంలో చర్చిలో ప్రవేశించి, అక్కడ ఉన్న వారిని తీవ్రంగా గాయపర్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

మనదేశం ప్రజాస్వామ్యదేశమని, రాచరిక వ్యవస్థ కాదనే విషయాన్ని మతవాద పార్టీలు గుర్తుంచుకోవాలని, ప్రతి పౌరుడు భారత రాజ్యాంగానికి లోబడి జీవించాలని అన్ని కులాలను, అన్ని మతాలను సమాజంలో సమానంగా గౌరవించాలన్నారు. వేరు వేరు ప్రాంతాలలో అక్కడి ప్రజలు తినే ఆహారపు అలవాట్లపైన ప్రజలు పాటించే సంస్కృతి మీద ఆర్ఎస్ఎస్, బిజెపి పెత్తనం ఎంటని వాసు వద్దూరి సూటిగా ప్రశ్నించారు. మైనార్టీ వర్గాలైన క్రిస్టియన్లపై, ముస్లింలపై, బడుగు, బలహీన వర్గాలపై కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో రోజు రోజుకు దాడులు జరుగుతున్నాయని వాసు ఆవేదన వ్యక్తం చేసారు. దాడులు జరుగుతున్న చోట పోలీసులు కేసులు నమోదు చేసి, శిక్ష పడేలా చూడాలని వాసు డిమాండ్ చేసారు. జాన్వాడ చర్చిపై జరిగిన దాడిని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని, అక్కడ ప్రజలకు మనోధైర్యాన్నివ్వాలని ఆయన విజ్ఞప్తి చేసారు. అక్కడి సంఘటన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర బిఎస్పి అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శకు వెళ్తే అక్రమంగా అరెస్టు చేసారని, అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంధ్యల వెకన్న, చల్లూరి రాజు, గాజె రాజ్‌కుమార్, ఆకునూరి అచ్చుతేలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం



జమ్మికుంట, ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని సిఐటియూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, రైతు సంఘం జిల్లా కమిటి సభ్యుడు చెల్పూరి రాములు అన్నారు. సయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెయం) కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, రైతు సంఘం జిల్లా కమిటి సభ్యుడు చెల్పూరి రాములు కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎండగడతామని హెచ్చరించారు. మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి గతంలో ఢిల్లీ రాజధానిలో లక్షలాది మందిగా నిరసన తెలియజేస్తే ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నటువంటి కేంద్ర ప్రభుత్వం ఈరోజు అదే చట్టాలను మళ్లీ ముందుకు తీసుకువచ్చి కార్మికులపై రుద్దాలని చూస్తుందని అన్నారు. కార్మికుని పిల్లలకు కార్పొరేట్ విద్య అందించాలని, అలాగే వారికి నివాస స్థలాలు ఇవ్వాలని ఏఐటియుసి పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్, దండిగారి సతీష్, రాజకుమారి, ముద్దమల్ల కుమార్, రావుల ఒదెలు, వద్దూరి కిషోర్, సురేష్, శంకర్, కుమార్, రాజు, శ్రీనివాస్, ఉపేందర్, సిఐటియు రైతు సంఘం, హమాలీ సంఘం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక, భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు లో ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని యాదవ సంఘం భక్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో యాదవ సంఘం అధ్యక్షులు పాక ఆలప్ప, ఉపాధ్యక్షులు భాషబోయిన రమేష్, భాషబోయిన మల్లిఖార్జున్, భాషబోయిన రాజేందర్, పెద్దమనుషులు, మహిళలు, పురుషులు ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి బోనం, యాదవ కుల బొమ్మను నెత్తిన ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించారు. డిజెతో పాటు డప్పుచప్పుళ్ళతో ఊరేగింపుగా వెళ్ళిన మహిళలు, పురుషులు, పెద్దలు యాదవ సంఘం వద్దకు గంగమ్మ తల్లి బోనం, యాదవ కుల బొమ్మలు, యాదవ సంఘం ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు పాక ఆలప్ప, ఉపాధ్యక్షులు భాషబోయిన రమేష్, సభ్యులు భాషబోయిన మల్లిఖార్జున్, భాషబోయిన రాజేందర్, పెద్దలు, మహిళలు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ సెక్షన్ల జీవోను వెనక్కి తీసుకోని డ్రైవర్లను ఆదుకోవాలి




కమలాపూర్, ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ బిఎన్ఎస్ 106(1)(2) సెక్షన్ల జీవోను వెనక్కి తీసుకుని స్కూల్ వ్యాన్ డ్రైవర్లను ఆదుకోవాలని కమలాపూర్ మండల ప్రైవేట్ స్కూల్స్, డ్రైవర్ల అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ కోరారు. తెలంగాణ ఓరుగల్లు ప్రైవేట్ విద్యా సంస్థల బస్ డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, వ్యాప్తంగా బంద్ చేపట్టారు. ఆల్ ఇండియా మోటార్స్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్స్ నాయకులు కలిసి శుక్రవారం దేశవ్యాప్తంగా రవాణా బంద్ చేపట్టారు. ఈ నేపథ్యంలో కమలాపూర్ మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ హైస్కూల్ వ్యాన్ నడవడంతో కమలాపూర్ మండలం స్కూల్ వ్యాన్ డ్రైవర్లు అందరూ కలిసి వ్యాన్ ను అడ్డుకున్నారు. డ్రైవర్లకు దేశవ్యాప్తంగా కనీసం వేతనం 26000 రూపాయలు, పెన్షన్ 10,000 రూపాయలు అందరికి చెల్లించాలని, 2019 మోటార్ వాహన చట్టంను రాష్ట్రంలో అమలు చేయవద్దని, సవరణను ఉపసంహరించుకునే విధంగా కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇల్లు లేని స్కూల్ బస్సు డ్రైవర్లందరికి డబుల్ బెడ్ రూం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల ప్రైవేట్ స్కూల్స్, ఉపాధ్యక్షులు దేవకారి కృష్ణ, కార్యదర్శి పిల్లల పున్నం, డైరెక్టర్లు కిషన్, ప్రకాష్, సారంగం, నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కార్మికుల పట్ల మోడీ ద్వంద్వ వైఖరిని ఎండగడతాం




కమలాపూర్, ప్రభాత వార్త: దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక, రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామీణ భారత్ బంద్ నిర్వహించడం జరుగుతోందని ఏఐటియూసి హన్మకొండ జిల్లా అధ్యక్షుడు జక్కు రాజు గౌడ్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని హెచ్‌పి గ్యాస్ ప్లాంట్ కంపెనీ ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శనిగరపు వంశీ ఆధ్వర్యంలో కార్మికులు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎండగడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ప్రతి కంపెనీ కార్మికున్ని ప్రభుత్వ కార్మికునిగా గుర్తించాలని, పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం అందే విధంగా చూడాలని అన్నారు. కార్మికుని పిల్లలకు కార్పొరేట్ విద్య అందించాలని, అలాగే వారికి నివాస స్థలాలు ఇవ్వాలని ఏఐటియుసి పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు ధర్మల రామ్మూర్తి, సిపిఐ మండల కార్యదర్శి నకిర్తి ఓదెలు, ఇనసపల్లి శంకర్, రవి, హెచ్‌పి గ్యాస్ ప్లాంట్ ఏఐటియూసి నాయకులు వంశీ, బాలయోగి, శ్రీకాంత్, డ్రైవర్లు, లోడ్, అన్ లోడింగ్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### కమలాపూర్ జాతర పనులను పరిశీలించిన ఎండోమెంట్ అధికారి



కమలాపూర్, ప్రభాత వార్త: శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతర కమలాపూర్‌లో ఈనెల 21 నుండి 24 వరకు కమలాపూర్ సమ్మక్క గుట్ట వద్ద జరగనున్న జాతర పనులను శుక్రవారం దేవాదాయ శాఖ ఈఓ, జాతర ఇంచార్జీ వెంకట్రావు పరిశీలించారు. జాతర నిర్వహణ, ఏర్పాట్లు, భక్తులకు కల్పించే వసతులను జాతర నిర్వహణ కమిటీతో చర్చించారు. జాతర సందర్భంగా అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జాతర కమిటి చైర్మన్ ఆన్‌కార్ అశోక్, డైరెక్టర్ లు మస్న చంద్రశేఖర్, వైనాల సాంబయ్య, మౌటం బాలాజీ, బండి రవి, శనిగరపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఈటల రాజేందర్



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ పలువురిని పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల కోమల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఈటల రాజేందర్ కోమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా మండల కేంద్రంలో ఇటీవల మరణించిన పరకాల వెంకట లక్ష్మీ కుటుంబాన్ని ఈటల రాజేందర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమ్మె భారత్ బంద్



**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ కార్మికులు అంగన్వాడి టీచర్లు బస్టాండ్ కుదలి ప్రాంతం నుండి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం తహసీల్దార్ బసిరుద్దీన్ కు వినతి పత్రం అందించారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ గ్రేట్,యూనియన్ ఐఎన్టియు,ఐటియు,సిఐటియు,ఐఎఫ్టియు,కార్మిక సంఘాలు వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు సంయుక్త కిసాన్ వచ్చే రైతు వ్యవసాయ కార్మిక సంఘా ఐక్యవేదికలు శుక్రవారం రోజు బంద్‌కు పిలుపునిచ్చాయి. వారి డిమాండ్ మేరకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని,పెన్షన్ విధానాన్ని 10000 వేల రూపాయలకు అందరికీ చెల్లించాలని,నాలుగు లేబర్ కోడు,విద్యుత్తు సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థ వాటా అమ్మడం ప్రైవేటు పరం చేయడం ఆపాలని,కాంట్రాక్టు విధానం రద్దుచేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని,ధరల పెరుగుదలను అరికట్టాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని,అట్టడుగు వర్గాలపై అణచివేతను అరికట్టాలని,ప్రజా ఉద్యమకారులపై నిర్మిత భారాన్ని ఆపాలని,బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలను అందించాలని,కారోబార్ బిల్ కలెక్టర్లుగా సహాయ కార్యదర్శిలుగా నియమించాలని,వారిని పేర్మినెంట్ చేయాలని,జీవో నెంబర్ 51 ను సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,పాత కేటగిరి యధావిధిగా కోనసాగాలని,ఎనిమిది గంటల పని దినాలను వారాంతపు పండుగ జాతీయ ఆర్థిక సెలవులను ఇవ్వాలని,విధి నిర్వహణలో ప్రమాదం జరిగిన మరణించిన సిబ్బందిఒకి నష్టపరిహారం 10 లక్షలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆసనపెల్లి బానయ్య,వైద్య సంపత్,మ్యాథరి లచ్చయ్య,మల్లారపు నాగయ్య,అట్లా ఆంజనేయులు,వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ కార్మికులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా రథ సప్తమి వేడుకలు



**కోరుట్ల, ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మనగుడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే సూర్య నమస్కారాలు చేయించారు. ప్రముఖ యోగా మాస్టర్ క స్తూరీ రాజన్న యోగ, సూర్యనమస్కారాల విశిష్టతను తెలియజేశారు. టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా కన్వీనర్ మంచాల జగన్ మాట్లాడుతూ ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ సర్వ జీవులను ఆరోగ్యం ప్రసాదించే వాడు సూర్య భగవానుడు. ఆయుష్షు బ్రహ్మదేవుని వల్ల, ఐశ్వర్యం శివుని వల్ల సౌభాగ్యం జగన్మాతవల్ల, ఆరోగ్యం సూర్యుని వల్ల కలుగుతాయని నానుడి సూర్యుని కిరణ ప్రసరమే లేకుండా శరీరం పని చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, ఉపాధ్యాయులు చంద నాగరాజు, చింత మోహ న్, చావ్ల లక్ష్మీనారాయణ, గంగాధర్, 2వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానిది చారిత్రాత్మక నిర్ణయం బీసీ బిల్లు ప్రవేశపెట్టడం హర్షనీయం



**కోరుట్ల, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానం పెట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టిందని బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉంఆదన్నారు. బీసీల కులగణన బిల్లుతో రాష్ట్రంలో బీసీల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బీసీల కులగణన బిల్లును తీర్మానించడంతో బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : అసెంబ్లీలో సమగ్ర కులాల సర్వే, బీసీ బిల్లును ప్రవేశపెట్టడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెదులు సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కులాల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన ర్యాలీ



**కోరుట్ల, ప్రభాతవార్త**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పోరేట్ మత విధానాలను దిక్కరిస్తూ దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ విజయవంతమైనదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలో దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను చేయకపోగా భారత్ వెలిగిపోతుందన్నారు. శ్రామికుల వేతనాలు 20శాతం తగ్గిపోయిందని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వ మతతత్వ విధానాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కార్పోరేట్ల వరం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, నవీన్, సాయిలు, నరసింహులు, గంగారాం, సుగుణ, రమేష్, గంగు, భాగ్య, పద్మ, హైమది బేగం, హన్మంతు, దశరథం, చెన్న విశ్వనాథం, రాధ, వంశీకృష్ణ, మున్సిపల్ వర్కర్స్, మధ్యాహ్న వర్కర్స్‌లు పాల్గొన్నారు.

## ధూళికట్టలో కళాబృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

శుక్రవారం రోజు ఎలిగేడు మండలం లోకపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచే పరిసరాల పరిశుభ్రత డ్రగ్స్,గంజాయి,మాదకద్రవ్యాలు,ఆడపిల్లలని పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం,బేటి బచావో బేటి పడావో అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ పథకాలపైన అవగాహణ కల్పించడం జరిగింది. యువత పెడుతోవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లతో అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నారు. తల్లిదండ్రులకు తీరని దు:ఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది.అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలువుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు జనగామ ఈదునూరి పద్మ,కోంండ్ర వెంకన్నగౌడ్,ఇల్లందుల మల్లేష్‌గౌడ్,దీకొండ శ్రావణ్,జిన్న రమ,సలేంద్ర రాజన్న,కన్నూరి రేణుక,కట్కూరి శ్రీవల్లి,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారత్ బంద్‌ను నిర్వహించినట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త బంధులో భాగంగా ఎలిగేడులో ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు నష్టం చేసే విధానాలు అమలు చేస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను తెచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి అదాని అంబానీలకు కట్టబెడుతుందని విమర్శించారు. పెట్రోల్,డీజిల్ గ్యాస్ ధరలు నిత్యవసర సరుకులు ధరలు పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులను గురి చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ ఆపరేటర్ అధ్యక్షుడు మాతంగి రాయలింగు గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ఉపాధ్యక్షుడు ఇడుగురాళ్ల లక్ష్మణ్,మండల అధ్యక్షుడు సీట్ల శ్రీనివాస్,మండల కార్యదర్శి దేవేందర్,చంద్రయ్య,శ్రీనివాస్,గోల లక్ష్మణ్, ఆర్.లక్ష్మణ్, సత్యనారాయణ, మల్లయ్య, రామదాసులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాల్వశ్రీరాంపూర్ ఎస్సైగా ఓంకార్ యాదవ్


**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



శాంతి భద్రతల పరిరక్షణ తమ కర్తవ్యం అని కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్‌యాదవ్ అన్నారు. ఇటీవల బదిలీల్లో కాల్వశ్రీరాంపూర్ వచ్చిన ఎస్ఐ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసమే పోలీసులు పనిచేస్తారని ఫ్రెండ్లీ పోలీస్‌తో పాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్న నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని ఎలాంటి పైరవులకు తావులేదన్నారు.

# రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బుర్ర లక్ష్మీనారాయణ గౌడ్ విగ్రహ ప్రతిష్ట

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన బుర్ర నర్సింగంగౌడ్-బుచ్చవ్వల చిన్న కుమారుడైన బుర్ర లక్ష్మీరాజంగౌడ్ 09-02-1943వ సంవత్సరంలో జన్మించాడు.లక్ష్మీరాజంగౌడ్ చిన్నతనం నుంచి చదువుపై ఎంతో ఆసక్తి కనబరుస్తూ వృత్తి రీత్యా,వ్యక్తిత్వ రీత్యా ,సంస్కార రీత్యా మహోన్నతుడు,పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించిన బుర్ర లక్ష్మీరాజంగౌడ్ ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి పలువురికి మార్గదర్శకంగా,తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారు.ఆయన నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యా వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారు.ఎదుటి వారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా




వృద్ధి చెందుతుందని మనసా వచా నమ్మిన వ్యక్తి లక్ష్మీరాజంగౌడ్,కష్టమైన అంశాన్ని కూడా తన పాఠశాలలోని విద్యార్థులకు,తన సొంత గ్రామమైన రాఘవపట్నంలోని విద్యార్థులకు,గ్రామ ప్రజలకు అతి సులభంగా అర్థమయ్యే విధంగా జీవితంలో మచి నడవడికను ఏర్పరచుకొని ఎలా ఎదగాలి,ప్రజలకు తమకు తోచినంత సహాయం సహకారాలు అందించాలని బోధించే వారాయన.ఆపదలో ఉండేవారికి అండగా ఉండేవాడు.కాగా 22-08-2020లో మరణించాడు.తన విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న గ్రామ పెద్దలు తమ మరణించాడు.అన్న విషయం ఇప్పటికే నమ్మలేకపోతున్నామని మాలోనే ఒకరిగా కలసి మెలసి ఉంటూ తను చెప్పినటువంటి మంచి మాటలు గుర్తొస్తున్నాయని వాపోయారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,గ్రామపెద్దలు,ప్రజలు,విద్యార్థులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా టిఎన్జీవోల నిరసన కార్యక్రమం



**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**
అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు అఖిల భారత రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాద్యాక్షులు,టిఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఉద్యోగ జెఎసి చైర్మన్,టిఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్,టిఎన్జీవో జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవో ఉద్యోగులు,నాలుగవ తరగతి ఉద్యోగులు,పెన్షనర్లు,అనుబంధ సంఘాల ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టినారు.ఈ సందర్భంగా ఉద్యోగ జెఎసి చైర్మన్ భోగ శశిధర్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఆదాయ పన్ను పరిమితని 10 లక్షల రూపాయలకు పెంచాలని,కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని,అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలని తెలిపారు.జిల్లా కార్యదర్శి,మిర్యాల నాగేంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల,పెన్షనర్ల,అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.పెన్షనర్ల సంఘం జిల్లాఅధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ పెన్షనర్లను ఆదాయ పన్ను నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు అమరేంధర్‌రెడ్డి, రాజేంధర్, రవికుమార్, రాజేశం, మధుకర్, ప్రమోద్,శరత్ సంతోష్,రాజయ్య ,శ్రీనివాస్,తిరుపతి, మమత,కె.శైలజ, శ్రావణి,ఎం.శైలజ,శివానీ,విజయలక్ష్మి,లలిత,రమ్య,సుధారాణి,జనిత,రేఖా రాణి,ఉద్యోగులు,పెన్షనర్లు,అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి - ప్రాణదాతలుగా నిలవండి

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**
కొడిమ్యాల మండలం నాచుపల్లి జెఎన్టీయు కళాశాలలో శుక్రవారం క్రీశె సూర్యతేజ జ్ఞాపకార్థం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో కొండగట్టు జెఎన్టీయు కళాశాలలో మెగా రక్తదాన శిబిరం శుక్రవారం ప్రిన్సిపల్ కామాక్షి ప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కామాక్షిప్రసాద్ మాట్లాడుతూ జెఎన్టీయు కళాశాలలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి శిబిరం నుద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ప్రతిరోజు రక్తం లేకుండా చాలా మంది యువత మరణించడం జరుగుతుందని అన్నారు.జిఎన్‌టియు కళాశాల నుండి విద్యార్థులు యూత్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం తీసుకోగలరని రాధాకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్టీయు కళాశాల ప్రిన్సిపల్ కామాక్షి ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ వేణుగోపాల్,జెఎన్టీయు హాస్టల్ మేనేజర్ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రవీణ్,టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ సుర రామకృష్ణారెడ్డి,టాటా ఎఐఎ లైఫ్



ఇన్సూరెన్స్ అడ్వైజర్లు వడ్లకొండ రవీంధర్, తిరుణహరి హరేంధర్,జోగు అనిల్,మందల గోపాల్‌రెడ్డి,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ బొమ్మడి మహేష్, సిబ్బంది, జెఎన్టీయు కళాశాల విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతి అన్యువల్ స్పోర్ట్ మీట్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ విద్యార్థులకూ స్థానిక గీత విద్యాలయం క్రీడ ప్రాంగణంలో జ్యోతి అన్యువల్ స్పోర్ట్ మీట్ -2024 పేరిట క్రీడ పోటీలు నిర్వహించారు.పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షులు బోయినపల్లి శ్రీధర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఒలంపిక్ క్రీడ జ్యోతితో పరుగు తీసి పోటీలను ప్రారంభింపజేశారు.శాంతికి చిహ్నం అయిన పావురాన్ని గాలిలోకి వదిలారు.అదే విధంగా స్కౌట్స్ అండ్ గైడ్స్,ఒక్కో పాఠశాలలోగల 4 హౌస్ విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.అదే విధంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మానసిక,శారీరక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అన్యువల్ అథ్లెటిక్,స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించామని అన్నారు.ఈ పోటీల్లో కోకో,బ్యాడ్మింటన్,డిస్కస్‌త్రో,రన్నింగ్,టెన్నికాయిట్,లాంగ్ జంప్,షాట్‌పుట్,వాలీ బాల్,మొదలగు క్రీడల్లో విద్యార్థుల సామార్థ్యాలను



పరీక్షించి,ప్రతిభావంతులను వెలికితీసుటకు పోటీలను నిర్వహించామని అన్నారు.అదే విధంగా తర్వాత జరిగే ముగింపు వేడుకల్లో విజేతలను ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రజిత, అజిత,ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీకర ఆసుపత్రిలో అరుదైన శ్త్రస చికిత్సశ్త్రస చికిత్స చేసి 7 కిలోల కణతిని తొలగింపు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె గల శ్రీకర ఆసుపత్రిలో గురువారం అరుదైన శస్త్ర చికిత్స చేసి 7 కిలోల కణతిని తొలగించారు.ఆదిలాబాద్ జిల్లాకు జన్నారంకు చెందిన 50 సంవత్సరాల ఓ మహిళ కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరగా అన్ని పరీక్షలు నిర్వహించి కడుపులో కణతి ఉందని నిర్ధారించి శుక్రవారం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చౌటపల్లి శ్రీకాంత్,డాక్టర్ నాగరాణిలు,కడుపులో ఉన్న ఏడు కిలోల కణతిని శస్త్ర చికిత్సచేసి తొలగించారు.ఇంత పెద్ద ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్లను కుటుంబ



## సార్వత్రిక సమ్మెకు యుయస్పిసి జిల్లా శాఖ మద్దతు

### నల్ల బ్యాడ్జలతో సంఘీభావ నిరసన

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని,విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను,అమ్మకాన్ని నిలిపివేయాలని ,కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సంపూర్ణంగా బలపరుస్తున్నది.కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులు,రైతులు,సాదారణ ప్రజలతో పాటు మధ్య తరగతి ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత




పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవు,ఉద్యోగ భద్రత లేదు.ఏళ్ల తరబడి కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నారు.సార్వత్రిక సమ్మె,గ్రామీణ భారత్ బంధ్‌కు మద్దతుగా శుక్రవారం ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలో సంఘీభావ ర్యాలీలు నిర్వహించడం జరిగింది.కృతజ్ఞతలతో స్టీరింగ్ కమిటీ నాయకులు టి.శ్యామ్‌సుందర్,ఎన్నం రాంరెడ్డి,అంబటి బూమేశ్వర్, కొక్కుల రాంచంద్రం,ఎం.బన్న కె.శ్రీనివాస్, టి.ఆగమయ్య, జయంత్, శ్రీనివాస్, గోవర్ధన్, శ్రీధర్,కుర్ర మల్లేశం,పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి రాధిక

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
రథ సప్తమిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్‌కుమార్ సతీమణి రాధిక,జమున,తవుటు రాంచంద్రం,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ నూతన ఎస్సై, ఎంపిడిఒలకు కాంగ్రెస్ శ్రేణుల సన్మానం



మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్‌ను, నూతనంగా ఎంపిడిఒగా నియమితులైన రాజేంధర్‌రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, రుత్త నారాయణ, జాఫర్, రొడ్డ రాజు, దామెర రాజశేకర్, గంగారెడ్డి, తోట భూమనందం, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి డిఎస్పి సన్మానించిన బిజెపి శ్రేణులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి నూతన డిఎస్పిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వర్‌రావుని బిజెపి శ్రేణులు శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, వర్షకొండ మాజీ ఎంపిటిసి తోగిటి ఎంబేర్ మనార్, బజిపిపి జిల్లా నాయకులు కొండ్లెపు శ్రీకాంత్, గంగాధర్, జగన్, బండారి రమేష్, ఒంకారి అంజయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని కొనరావుపేట గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిదుల కింద అభివృద్ధి పనులకు రూ.5లక్షల మంజూరు కాగా సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, నాయకులు మారు గంగారెడ్డి, మారు సాయిరెడ్డి, పరందాములు, ఆనంద్, పులింటి స్వామి, అనంతరెడ్డి, నారాయణ, అనిరెడ్డి మారుతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్లలో వాటర్ ప్లాంట్ పున:ప్రారంభం



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మండలంలోని వెల్లుల్ల గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం పున:ప్రారంభించారు. గత కొద్ది రోజులుగా పనిచేయకుండా ఉన్న వాటర్ ప్లాంట్‌కు మరమ్మత్తులు చేపట్టి పున:ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మారు సాయిరెడ్డి, విడిసి చైర్మెన్ తొగిటి అంజయ్య, పంచాయితీ కార్యదర్శి ఆశోక్, మంచాల శివ, రాజేష్, శానయ్య, నరేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి-కోరుట్ల పట్టణాలల్లో 90శాతం వరకు మార్కెట్‌ల నిర్మాణం పూర్తి

-మిగిలిన 10శాతం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి-కోరుట్ల పట్టణాలల్లో 90శాతం వరకు మార్కెట్‌ల నిర్మాణం పూర్తి అయ్యాయని శాసన సభ సమావేశాల్లో నియోజకవర్గ సమస్యలపై జీర్ అవర్‌లో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ప్రస్తావించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్లాట్ ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్ళుమంజూరు చేశారాని అలాగే ప్లాట్ లేని వారికి వెయ్యి ప్లాట్లు గుర్తించామని ఎలక్షన్ నోటిఫికేషన్ వలన అట్టి ప్లాట్‌లను పేదవాళ్ళకు పంపిణీ చేయలేకపోయమని తొందరగా లబ్దిదారులకు అట్టి ప్లాట్‌లను పంపిణీ చేయాలని కోరారు. కొంతమంది వాళ్ళ రాజకీయ ప్రయోజనాల కోసం ప్లాట్లను కబ్జా చేయాలని చూస్తున్నారాని ఎంపి ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే ఆ యొక్క ప్లాట్‌లను లబ్దిదారులకు అందేలా చూడాలని కోరారు. మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాలలో సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల నిర్మాణం 90శాతం వరకు పూర్తయ్యాయని మిగిలిన 10శాతం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆర్థిక శాఖ మంత్రిని కోరారు.అలాగే పట్టణంలోని హై స్కూల్, జూనియర్ కళాశాల ఒకే భవనంలో ఉన్నాయని ప్యాసివైజ్ ద్వారా వాటిని విభజించి జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.

## డాక్టర్‌పై దాడి.. నలుగురిపై కేసు నమోదు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని గాయత్రి హాస్పిటల్ డాక్టర్ పుప్పాల నీలి సాగర్‌పై దాడి చేసిన సంఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై చిరంజీవి శుక్రవారం తెలిపారు. వివరాళ్ళోకి వెళితే ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన అబ్బూరి చిన్న మల్లయ్య మృతి చెందడంతో డాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మృతి చెందాడాని ఆరోపిస్తూ అతడి బంధువులు అబ్బూరి మహేష్‌గౌడ్, ఆశోక్‌గౌడ్, రాకేష్ గౌడ్, అల్వాల శ్రీనివాస్‌లు గురువారం మెట్‌పల్లికి వచ్చి మెట్‌పల్లి గాయత్రి ఆసుపత్రి వైద్యుడు నీలిసాగర్‌పై దాడి చేశారు. కాగా ఆసుపత్రి వైద్యుడు సాగర్ ఫిర్యాదు మేరకు పై నలుగురితో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

**మెట్‌పల్లిలో ఆసుత్రులు బంద్...**

వైద్యుడిపై దాడికి నిరసనగా మెట్‌పల్లి ఐఎంఎ ఆధ్వర్యంలో శుక్రవారం ఒకరోజు పట్టణంలోని ఆసుపత్రులన్ని బంద్ పాటించాయి. ఆకారణంగా వైద్యుడిపై దాడి చేయడం సమంజసం కాదని మరోసారి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం వైద్యులకు రక్షణ కల్పించాలని ఐఎంఎ సభ్యులు ప్రభుత్వంను కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం,అక్షరాభ్యాసం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్-2 అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం,బాల బాలికలకు అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. అనంతర సూపర్వైజర్ మమత మాట్లాడుతూ ఆరునెలలు దాటిన పిల్లలకు తల్లి పాలతో పాటు ఇంటిలో తయారుచేసిన ఉగ్గు లేదా మెత్తగా ఉడికించిన అన్నం అందించాలని గర్భిణీ స్త్రీలు రోజు ఆహారంలో ఆకు కూరలు,పండ్లు,పాలు,పప్పు దినసులు,చిరు దాన్యాలు,తినడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా పుడతారన్నారు.అలాగే ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని టిటి ఇంజక్షన్లు తీసుకోవాలన్నారు.రక్తహీనత గురించి ఐరన్ టాబ్లెట్లు 100 వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వసంత,గర్భిణీ స్త్రీలు తల్లి,పిల్లలు పాల్గొన్నారు.

## ఎస్సై కిరణ్‌ను సన్మానించిన అంబేద్కర్ సంఘ నాయకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలానికి కథలాపూర్ నుండి బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్సై కిరణ్‌కుమార్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ జిల్లా నాయకులు, అడ్వకేట్ ఎర్ర రమేష్, మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి లక్ష్మణ్, మండల అధికార



ప్రతినిధి పెద్ద బాలరాజు, నాయకులు నిగ రవి, మోతె రమేష్, ఉపాధ్యక్షుడు దళిత రాజు, ఉయ్యాల లక్ష్మణ్, ముత్యం రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## నిరుపేదలకు అండగా కోరుట్ల ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ నియోజకవర్గ యువతకు, నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారాని టిఆర్ఎస్‌వై నియోజకవర్గ నేత ఒజ్జల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా అసెంబ్లీ సమావేశాల్లో అడుగుపెట్టిన యువ నాయకుడు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విద్యా, వైద్యంపై గలమెత్తి నిరుపేద కుటుంబాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన ఇండ్ల స్థలాలను ఎంపి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే లబ్దిదారులకు పట్టాలను అందజేయాలని విన్నవించడం హర్షణీయమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి, కృషిచేస్తారాని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు.

## వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాల్లో పాల్గొన్న చిన్నారి




మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కరీంనగర్ పట్టణంలో జరుగు తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆధ్యా త్మిక కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని చైతన్యనగర్‌కు చెందిన ఎలుగందుల అజయ్-సామిలి దంపతుల కూతురు ఎలుగందుల స్థైర్య శుక్రవారం కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి పలువురి ప్రశంసలు అందుకుంది. కాగా నిర్వహకులు శాలువ, మెమోంటోతో ఎలుగందుల స్థైర్యను సన్మానించారు.

## చెప్యాలలోని రామాలయం సన్నిధిలో గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని రామాలయ దేవాలయం సన్నిధిలో నూతనంగా నిర్మించిన గణపతి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం వేద పండితులతో శ్రీశ్రీ శ్రీకాంత్ శర్మ పురోహితుల చేతుల మీదుగా గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది.హోమం అభిషేకాలు పూజ కార్యక్రమం చేశారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవా సమితి కమిటీ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి,భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టర్ కలిసిన సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్

**మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ లావణ్య**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్గా లావణ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ గౌతమిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కమిషనర్గా పని చేసిన కమిషనర్ అయాజ్ జమ్మికుంట కమిషనర్గా బదిలీ కాగా హైదరాబాద్ జిహెచ్ఎంసి అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న లావణ్య సిరిసిల్ల కమిషనర్గా బదిలీ చేయగా బాధ్యతలు స్వీకరించాగా పలువురు కౌన్సిలర్లు కమిషనర్కు పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారీ పడి గీత కార్మికునికి గాయాలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని రంగమ్మపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బాలసాని శ్రీనివాస్ అనే గీత కార్మికుడు తాటిచెట్టుపై నుండి జారీ పడి తీవ్ర గాయాలపాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. రంగమ్మపల్లి గ్రామానికి చెందిన బాలసాని శ్రీనివాస్ అనే గీత కార్మికుడు పెద్దపల్లి తాటి వనంలో తాటిచెట్టు ఎక్కి జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారి కులవృత్తిలో భాగంగా ఎప్పటిలాగే తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారీ తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు గమనించి హుటాహుటినా జమ్మికుంటలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా కుడి కాలు విరిగినట్లు తెలిపి మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ ను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని తోటి గీత కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఈటల రాజేందర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలో డింగరి శ్రీనివాసచార్యులు మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో నోముల రాయమల్లు ఇటీవల మృతి చెందగా మృతుల కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఈటల రాజేందర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను తెలుసుకుని, మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు, సురేందర్ రాజు, ఎండి. నసీరోద్దీన్, మాజీ సర్పంచ్ కడిపికొండ కోమల్ రెడ్డి, కడిపికొండ శ్రీనివాస్ రెడ్డి, మిల్కూరి మల్లారెడ్డి, రాములు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్టల ఊరేగింపు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని చల్లూరులో శ్రీ శివాలయం ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలోని పుర వీధుల గుండా మహా గణపతి, పార్వతి దేవితో పాటు మహా లింగేశ్వర స్వామి ప్రతిష్టను మంగళవాయిద్యాలతో, కోలాట నడుమ శోభయాత్ర జరుగగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. దీనికి ముందు గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాల బాలకిషన్ రావు, అర్చకులు ఎలబాక రాజగోపాల శర్మతో పాటు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఖేల్ మస్తీ



**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని గోపాల్రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పిల్లలకు చదువులతోపాటు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 700 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో 17వ తేది శనివారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ను కలిసి ఆహ్వానపత్రిక అందజేసిన కండ్లపల్లి గ్రామ అంబేద్కర్ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత, శేఖర్, కౌన్సిలర్ కూతురు రాజేశ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్కుమార్ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిడివో విజయలక్ష్మి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల అర్బన్ మండలం ఎంపిడివోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

**ధర్మపురి, ప్రభాతవార్త :**



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యమధర్మరాజు దేవాలయంలో శుక్రవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు మన్యసూక్తం, ఆయుష్యాసూక్తంతో అభిషేకం, హోమం, హారతి, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి ఆలయానికి వచ్చిన భక్తులు పూజల్లో పాల్గొని ధర్మరాజు దేవాలయంతో పాటు నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్, అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీలో కులగణన తీర్మానం హర్షనీయం

**టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్కుమార్**

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



అసెంబ్లీ ఎన్నికల్లో బిసి కుల గణన చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శుక్రవారం బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బిసి కులగణన తీర్మానంను ప్రవేశపెట్టడం పట్ల టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్కుమార్ తమ సంఘం తరపున హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జగిత్యాల బిసి సంఘ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం జరిపి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్లకు, ప్రభుత్వంకు ,రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మద్దతు తెలపడం పట్ల, ఆయా పార్టీల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయా పార్టీల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎవరి కుల దామాషా ప్రకారం వారు హక్కులు పొందడమే ప్రజాస్వామిక సామాజిక న్యాయం అని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనను గుర్తు చేశారు. 90 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే కొనసాగుతున్న రిజర్వేషన్ల సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలు నష్టపోతున్నాయన్నారు.

## ఫోక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహన

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో కలెక్టర్ ఆదేశాల మేరకు స్నేహిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు స్నేహిత కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఫోక్సో చట్టంపై అవగాహన విద్యార్థులు ఏదైనా సమస్య ఎదుర్కొన్నప్పుడు నిర్భయంగా 100, 1098 కు డయల్ చేయడం ద్వారా సమస్యను దృష్టికి తీసుకురావడం స్నేహిత బృందానికి తెలపాలని సూచించారు. డాక్టర్లు మాట్లాడుతూ... విద్యార్థిని, విద్యార్థులకు ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన, న్యూట్రిషన్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే హానీ గూర్చి వివరించారు. అదే విధంగా ఈ స్నేహితుల టీం సభ్యులు ఇంటర్నెట్ వినియోగం, యోగా వివిధ అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా, డాక్టర్ కుద్సియ మహీన్, డాక్టర్ హిమబిందు, ఏఈవో లక్ష్మణ్, సచిన్ రెడ్డి, రమాదేవి, వరశ్రీ, అంగన్వాడీ ఆశ, ఐసిడిఎస్ సభ్యులు, సిఆర్పి గుర్రప్పా, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

**- సీఐటీయు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి**

**మానకొండూర్, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక విధానాలను వ్యతిరేకిస్తున్న మోడీ కార్పోరేట్, మతతత్వ విధానాలకు నిరసనగా శుక్రవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మానకొండూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ 10ఏళ్ల పాలనలో రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమదోపిడికి గురి చేస్తున్నారు. కనీస వేతనం నెలకు రూ.26వేలు నిర్ణయించేందుకు బీజేపీ ప్రభుత్వం అంగీకరించడం లేదన్నారు. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కోసం వారం రోజులుగా ఢిల్లీలో రైతాంగం చేపట్టిన ఆందోళనపై డ్రోన్ల ద్వారా టియర్ గ్యాస్, సిమెంట్ దిమ్మలతో, మేకులతో రోడ్ల బ్లాక్ చేయడం, లాఠీచార్జీ వంటి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బీజేపీ నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పోరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయన్నారు. పాలకులు కార్పోరేట్లకు 211లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బీజేపీ ప్రభుత్వ హయాంలోనే ధరలు కనివిని ఎరుగని రీతిలో



30నుండి 56శాతం వరకు పెరిగాయి. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ల పరం చేస్తుందన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్(ఎన్ఎంపి)పాలసీ ద్వారా మౌళిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నది. ఈ విధానాలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పు తెస్తున్నాయి. ఎలక్టోరల్ బ్రాండ్ల పేరుతో ఇప్పటివరకు బీజేపీ పార్టీ గణనీయంగా కార్పోరేట్ సంస్థల నుండి నిధులు పొందింది. ఈ విధానం రాజ్యాంగ వ్యతిరేకమని నేడు సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. ఈ విధానాన్ని మొదటినుండి వామపక్ష పార్టీలు వ్యతిరేకిస్తు వచ్చాయి. ప్రజా వ్యతిరేక బీజేపీకి రాబోయే ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ భద్రయ్య, గట్టు సతీష్, చల్లా లక్ష్మణ్, మల్లారెడ్డి, దండు నరసయ్య, వెంకటేష్, సిహెచ్ సంపత్, పోచయ్య, ఏ లక్ష్మి, కె రోజా, కె తిరుమల, రాజమణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ సతీసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, మండలి డిప్యూటీ చైర్మన్ దంపతులకు ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి, శేష వస్త్రాలు కప్పారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు లడ్డూ ప్రసాదం అందజేశారు. ఇక్కడ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

# ఓసిపి 1ను సందర్శించిన జిఎం సిపిపి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1ను జిఎం సిపిపి జక్కం రమేష్ శుక్రవారం సందర్శించారు. ఓసిపి 1 పిఓ. రాధాకృష్ణ ముందును ఆయనను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఓసిపి 1 వ్యూ పాయింట్ నుంచి గనిని వీక్షించిన జిఎం సిపిపి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే కొత్తగా ప్రారంభం కానున్న రామగుండం కోల్‌మైన్స్, జిడికె ఓసిపి 10 ఎక్స్ ప్యాన్షన్ కోసం ప్రతిపాదనలు, సర్వే చేసిన ఏరియా మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఓసిపి 1 ప్రొడక్షన్ స్థితి గతులను, యంత్రాల వినియోగం, వాటి పని తీరు మొదలగు అంశాలపై చర్చించి, తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఓసిపి 1కు నిర్దేశించిన లక్ష్యాన్ని 55 రోజుల ముందుగానే సాధించినందుకు పిఓ రాధాకృష్ణ, మేనేజర్ ఉదయ్ హరిజన్, పిఈ ఆర్.శ్రీనివాస్, ఇతర అధికారులు, సూపర్ వైజర్లను, యూనియన్ నాయకులను అభినందించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పి.ఎలిషా, పిఈ ఆర్.ఎనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్, సేఫ్టీ ఆఫీసర్ కోటయ్య, సర్వే అధికారి యానాది శెట్టి తదితరులున్నారు.

# ఐదు వందల కోట్ల ఆస్తి ఎక్కడ ఉందో సంజయ్ పత్రాలు తెస్తే సంతకం పెడతా

**- ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాటలు పద్ధతిగా లేవు**

**- యాసంగి పంటకు క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలి**

**- బండి సంజయ్ వ్యక్తిగత దూషణలు మానుకోవాలి**

**- ఎన్నికలు రాగానే ప్రజలు గుర్తుకు వస్తున్నారు - కరీంనగర్ మాజీ ఎంపి వినోద్ కుమార్**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఐదు వందల కోట్ల ఆస్తి ఎక్కడ ఉందో బండి సంజయ్ పత్రాలు తెస్తే సంతకం పెడుతానని అధికారం కోసం అడ్డగోలు అబద్దాలు ఆడుతున్నారని మాజీ ఎంపి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్, కెటిఆర్‌లపై కరీంనగర్ ఎంపి బండి సంజయ్ వ్యక్తిగత దూషణలు చేయడం సోయి లేని మాటలు మాట్లాడడం పద్ధతి కాదన్నారు. ఉపాధిహామీ, హరితహారం, అంగన్‌వాడి, ప్రధానమంత్రి సడక్ యోజనలాంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నిధులను కూడ తానే తెచ్చినట్లు చెప్పుకోవడం హస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్రం ఏ పార్టీ వారు ఎంపిగా ఉన్న నిధులు వస్తాయని గ్రామీణ ప్రాంతాల్లో పేద వర్గాలకు అదనంగా వంద రోజులు పని కల్పించాలని ఉపాది హామీ పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని ఈ పథకం ప్రజల హక్కన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను తాను ఇచ్చినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్ల పదవి కాలంలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయ రహదారి అయినా తెచ్చాడా...ఐఐటీ, నవోదయ పాఠశాల, పరిశ్రమలు, మెడికల్ కళాశాల, ఒక్క పవర్‌లూం క్లస్టర్ ఆయన తెచ్చినవా అని ప్రశ్నించారు. తాను ఎంపిగా ఉన్న సమయంలో బిజెపి ప్రభుత్వంలో స్మార్ట్‌సిటీ తెచ్చి వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని వినోద్ కుమార్ తెలిపారు. మనోహరాబాద్ – కొత్తపల్లి రైల్వేలైన్ మంజూరు చేయించి ప్రస్తుతం సిద్ధిపేట వరకు రైలు నడుస్తుందని తెలిపారు. ఎల్కతుర్తి, హుస్నాబాద్, సిద్దిపేట, పిట్లం వరకు జాతీయ రహదారి మంజూరు చేయించి నిర్మాణం చేయించామని, కరీంనగర్‌లో ఐఐటి నిర్మాణం కోసం అప్పటి కలెక్టర్ నీతూ ప్రసాద్ భూమి కేటాయించారని తెలిపారు. బండి సంజయ్ ఎంపి అయ్యాక ఐఐటి కోసం నోరు కూడ మెదపడం లేదని విమర్శించారు. కొత్త జిల్లాలు ఏర్పాటైన తరువాత ప్రతి జిల్లాకు ఒక నవోదయ పాఠశాల ఉండాలని, గ్రామీణ పేద వర్గాలకు చెందిన పిల్లలకు అందాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ పదుల సంఖ్యలో లేఖలు రాశారని పేర్కొన్నారు. తనకు బోయినపల్లి మండలం



నర్సింగాపూర్‌లో 20 ఎకరాల భూమి ఉందని బండి సంజయ్ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశాడని ఆ భూమి నా సతీమణి మాదవి పేరుపై ఉందన్నారు. మాదవి గత 30 ఏళ్లుగా వైద్య వృత్తిలో ఉన్నారని తన కష్టార్జితంతో కొనుగోలు చేయడం జరిగిందని వినోద్ కుమార్ వివరించారు. సిఎం హోదాలో రేవంత్ రెడ్డి మాటలు సరికాదని యాసంగి పంటకు ఐదు వందల బోనస్ ఇస్తున్నారో లేదో అసెంబ్లీలో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ హయంలో కానిస్టేబుల్, స్టాఫ్‌నర్స్, గురుకుల ఉపాధ్యాయుల పరీక్షలు నిర్వహించి కోర్టు కేసుల ద్వారా నియామకాలు నిలిచిపోతే 25 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం హస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని ఎప్పుడు ఖాళీలను గుర్తిస్తారు..? డిసెంబర్ చివరి నాటికి ఈ ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవితాలతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆడుకుంటున్నాయని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, అక్కరాజు శ్రీనివాస్, ఆకునూరి శంకరయ్య, బోయినపల్లి జడ్పీటిసి ఉమాకొండయ్య, గజబీంకార్ రాజన్న, జక్కుల నాగరాజు యాదవ్, కుంబాల మల్లారెడ్డి, శ్రీనాథ్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అద్యక్షుడు మాట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి**

**చందుర్తి, ప్రభాతవార్త:** వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామ ప్రత్యేక అధికారులుచర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం గ్రామ ప్రత్యేకాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. చందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవి కాలం ముగిసినందున గ్రామ ప్రత్యేక అధికారులు గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపట్టాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. గ్రామ ప్రజల మౌళిక వసతులపై పంచాయతీ కార్యదర్శులతో మమేకమై ప్రత్యేక అధికారులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిఒ ప్రదీప్‌తోపాటు అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

**మొదటి పేజీ తరువాయి..**

దీనితో మున్సిపల్ చైర్‌పర్సన్ గా పుట్ట శైలజ, వైస్ చైర్మన్‌గా ఆరెపల్లి కుమార్‌లు తమ పదవులను కోల్పోయారు. ఈనెల 1వ తేదీన జిల్లా కలెక్టర్‌కు మంథని మున్సిపల్‌కు చెందిన 9మంది కౌన్సిలర్లు అవిశ్వాసంపైన నోటీసు ఇవ్వగా దీనిపైన ఈనెల 16న అవిశ్వాసంపైన ప్రత్యే సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారి చేశారు. ఆరీ ్వోను ప్రత్యేక అధికారిగా నియమించారు. కాగా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో 13మంది కౌన్సిలర్లకు గాను 9మంది కౌన్సిలర్లు హాజరైనారు. దీనిలోఅవిశ్వాసానికి అనుకూలంగా





పెండ్రు రమ సురేష్‌రెడ్డి, బొప్పకట్ల హన్మంతరావు, సీవతి బానయ్య, వికె రవి, కొట్టె పద్మ, గుండా విజయలక్ష్మి, వేముల లక్ష్మి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్‌లు చేతులు ఎత్తటంతో అవిశ్వాసం నెగ్గినట్లుగా ఆర్డీవో ప్రకటించారు. దీనితో నాలుగు సంవత్సరాల అనంతరం చైర్‌పర్సన్‌గా పుట్ట శైలజ, వైస్ చైర్మన్‌గా ఆరెపల్లి కుమార్‌లు తమ పదవులు కోల్పోవలసి వచ్చింది. మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జు ్న స్వామి పాల్గొన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా మంథని సిఐ రాజుగౌడ్, ఎస్సై వెంకట కృష్ణ, మదుసూదన్‌రావు, రాణి వర్మ బందోబస్తు నిర్వహించారు.

# బీసీ కుల గణనకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**- మానేర్ రివర్ ఫ్రంట్ పూర్తి చేసేందుకు నిధులు కేటాయించండి**

**- మాజీ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్, ప్రభాతవార్త:** అసెంబ్లీలో శుక్రవారం కులగుణన తీర్మానంపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది... తీర్మానంపై బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడినట్లు ఒక ప్రకటనలో తెలిపారు... కులగణన పకడ్బంధీగా నిర్వహించాలని ప్రభుత్వానికి గంగుల కమలాకర్ కోరారు. అదేవిధంగా కులగణనపై తీర్మానం మాత్రమే కాదు చట్టం చేస్తే బాగుంటుందని అన్నారు... భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణన చట్టం ఉండాలని, ఎలాంటి కోర్టు కేసులకు అవకాశం ఉండకూడదని గంగుల సూచించారు. కులగణన పూర్తికాగానే వెంటనే చట్టం చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కులగణన తర్వాత చట్టం ఎలాంటి పథకాలు అమలు చేయనుందో ముందే చెప్పాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఎంబీసీలను మొదటి గుర్తించింది తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గంగుల చెప్పారు. ఎంబీసీలకు మంత్రి పదవి ఇవ్వాలని సూచించారు. బీసీ సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీహార్‌లో ఇప్పటికే కులగణన చేశారని, కానీ న్యాయపరమైన చిక్కులు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా కరీంనగర్ పట్టణాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2016-17 సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాయంలో 450 కోట్లతో మానేరు రివర్ ఫ్రంట్ అనే ఒక గొప్ప ప్రాజెక్టును తీసుకువచ్చిందన్నారు. అందులో భాగంగా దక్షిణ భారతదేశం లోనే మొట్టమొదటగా తీగల వంతెనను కూడా నిర్మించిందన్నారు... నీటిపారుదల, పర్యాటక శాఖల సమన్వయంతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని 70 శాతం పనులు కూడా పూర్తి చేశామని అన్నారు.. మరో 39 శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు... మానేరు రివర్ ఫ్రర్‌ను అత్యధిక టెక్నాలజీతో పూర్తి చేసేందుకు గుజరాత్‌లోని సబర్మతి, సౌత్ కొరియా వంటి నగరాలలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని బృంద అధ్యయనం చేసి వచ్చిందని తెలిపారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పూర్తయితే కరీంనగర్ ఒక పర్యాటక కేంద్రంగా మారబోతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.



# ఆర్విన్‌ట్రీలో క్రీడా బహుమతుల ప్రధానోత్సవం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** చిట్టిపొట్టి చిన్నారులు తమ బుడి బుడి అడుగులతో ఆనంద కోలాహలాన్ని నింపుతూ ఉంటారు. అట్టి చిన్నారులకు ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం వివిధ అంశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి బహుమతులను అందజేశారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆటలంటే ఎంతో ఇష్టంగా ఉంటుందని, అందుకే విద్యార్థుల్లో ఆటలపై మక్కువ పెంచాలనే ఉద్దేశంతో క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించామని అన్నారు. అంతే కాకుండా చిన్నారులకు ప్రోత్సాహాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రీ ప్రైమరీ విద్యార్థులందరికీ కూడా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా సైబర్ మోసాలు

**- అవగాహనతోనే మోసాల బారీన పడకుండా ఉండవచ్చు**

**- రామగుండం సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణమూర్తి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా సైబర్ మోసాలు వినూత్న రీతిలో జరుగుతున్నాయని రామగుండం సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణమూర్తి అన్నారు. పెద్దపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణ మూర్తి విద్యార్థులకు, సిబ్బందికి సైబర్ నేరాలు జరిగే విధానం, సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవాల ఇసన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ మోసగాళ్లు పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా కొత్త కొత్త విధానాలతో సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ క్రైమ్ విషయంలో ప్రతీ ఒక్కరూ అప్‌టూడేట్ ఉంటే మోసాల బారీన పడకుండా ఉండవచ్చని అన్నారు. లోన్ యాపన్‌లకు దూరంగా ఉండాలని, కస్టమర్ కేర్ నెంబర్లను గూగల్‌లో అసలు వెతుకవద్దని, ఆయా సంస్థల అధికారిక వెబ్ సైట్‌ల నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నెంబర్లను పొందాలని, అపరిచిత నంబర్ల నుంచి ఫేస్ బుక్, వాట్సప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దని, ఆన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దని, వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దని, ఎల్ఎక్స్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేక్ బుక్ లాంటి యాప్స్‌లలో ఆర్మీ సోల్జర్లం, ఆఫీసర్లమంటూ ఎవరైనా సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దని, ఈజీ రిటర్న్స్, కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దని, పాస్వర్డ్, ఓటిపి, పిన్ లాంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లో ఎవరికీ షేర్ చేయవద్దని అన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని, లేకపోతే సైబర్ క్రైమ్ వెబ్ సైట్‌లో రిపోర్టు చేయాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, సిబ్బంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిమ్మతి శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులున్నారు.



# అంతర్ జిల్లా కరెంట్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

**- రూ.4.78లక్షల రూపాయల విలువ గల 33 మోటార్ల స్వాధీనం**

**- అరెస్ట్ వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**వేములవాడ, ప్రభాతవార్త:** అంతర్ జిల్లా కరెంట్ మోటార్ల దొంగల ముఠాను వేములవాడ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలో వ్యవసాయ పొలాల వద్ద ఉన్న కరెంట్ మోటార్లను దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. అరెస్టయిన వారిలో మహ్మద్ అజార్ పాషా, బాషబోయిన నాగరాజు, నీలం మౌనీష్, దండ్ల శ్రీకాంత్ ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.4.78లక్షల రూపాయల విలువ గల 33 కరెంట్ మోటార్లను స్వాధీనం చేసుకున్నట్లు, అదేవిధంగా టిఎస్ 23ఎ 8354, ఎపి 36 ఎఎల్ 1221 నెంబర్లు గల రెండు ద్విచక్ర వాహనాలు, టిఎస్ 23 ఇ 3777, టిఎస్ 02 ఎఫ్ఎఫ్ 7264, ఎపి 31 బిపి 1266, ఎపి 28 డిజె 4893, టిఎస్ 23 డి 8346 నెంబర్ గల నాలుగు కార్లు, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో నిందితుడు కామారెడ్డి చెందిన సోహైల్ పరారీలో ఉన్నట్లు, అతన్ని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. వీతాగుడుకు బానిసై సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వీరందరి మధ్య పరిచయాలు ఏర్పడగా దొంగతనాలకు అలవాటు పడ్డారని, దొంగతనం చేసిన మోటార్లను



అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు, తాగుడుకు ఉపయోగించే వారని, ఈ క్రమంలోనే సుమారు 33 మోటార్ల వద్దకు దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. వీరి వద్ద ఉన్న కార్లలో మోటార్లను వేసుకొని పోలీసు వారికి అనుమానం రాకుండా కామారెడ్డి వెళ్లి అమ్ముకొని వద్దామని వెళ్తున్న క్రమంలో మర్రిపల్లి వద్ద కార్లను ఆపి వేములవాడ రూరల్ పోలీసులు తనిఖీ చేయగా, దొంగిలించిన మోటార్లు లభ్యమయ్యాయని, దీంతో వీరిని అదుపులోకి తీసుకొని, విచారించగా, అసలు విషయం తెలిసిందని, ఈ మేరకు వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించిన నిందితులను పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని రివార్డులు అందజేసి ఎస్పీ అభినందించారు.



## కరీంనగర్ వార్త

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** మన జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి సూచన మేరకు సమీకృత మహిళా, శిశు అభివృద్ధి, షీ టీమ్స్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో బాల,బాలికలకు స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా షీ టీమ్స్ ఇంచార్జ్ శ్రీలత ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమీకృత శిశు అభివృద్ధి సేవ సూపర్వైజర్ అరుణ, విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో స్నేహితుల పట్ల ఎలా మెలగాలో, అంతర్జాలాన్ని ఎలా వాడాలో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల ఉరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది పాఠశాలలో విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని తమ పాఠశాలలో నిర్వహించినందుకు పాఠశాల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు జిల్లా పాలనాధికారికి, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్స్ ఇంచార్జ్ శ్రీలత, సమీకృత శిశు అభివృద్ధి సేవ సూపర్వైజర్ అరుణ, షీ టీమ్స్ శ్రీలత, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, వినోదరావు, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు హరిప్రియ, శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భగవతిలో బహుమతుల ప్రధానోత్సవం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరానికి గాను భగవతి పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన గేమ్స్ అండ్ స్పోర్ట్స్ విజేతలైన విద్యార్థులకు గాను బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బి.రమణరావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి పాల్గొనగా విద్యార్థులు గెలుపు, ఓటముల గురించి చాలా చక్కగా వివరించారు. గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థుల చప్పట్ల మధ్య పాఠశాల చైర్మన్ బి.రమణారావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, గెలుపొందని విద్యార్థులు ఎప్పుడు నిరుత్సాహ పడకూడదని, ఆటల్లో వారి భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమైనదని తెలియజేశారు. విద్యార్థులు ప్రతీ రంగంలో చురుకుగా ఉండాలని సూచించారు.





## శాంతిభద్రతల పరిరక్షణ మా ప్రథమ కర్తవ్యం

# ఫ్రెండ్లీ పోలీస్‌కే ప్రాధాన్యత

**బాధ్యతలు స్వీకరించిన కొత్త సిఐ**

**వరంగంటి రవి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ సవ్యంగా ముందుకు సాగాలంటే పోలీసులు, ప్రజలు మమేకమై.. చేదోడు.. వాదోడుగా ఉన్నప్పుడే శాంతిభద్రతలు చట్టపరిధిలో ఉంటాయని, వాటి పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు రక్షణగా పనిచేస్తామని ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు మొదటి ప్రాధాన్యతనిస్తామని జమ్మికుంట పట్టణ సిఐగా శుక్రవారం వరంగంటి రవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాటా ్లడారు. సమాజంలో ప్రతిపౌరుడు యూనిఫాంలేని పోలీసేనని, చట్టాన్ని కాపాడవల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జమ్మికుంట ప్రాంతంపై తనకు కొంత అవగాహన ఉందని, తన సిబ్బంది, ప్రజల సహకారంతో ముందుకు సాగుతా మన్నారు.



మొదటగా జమ్మికుంట పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారిస్తామని, సిసి కెమెరాల నిరంతర నిర్వాహణ, ఇసుక అక్రమ రవాణా, గంజాయి (డ్రగ్స్) వంటి దందాలపై ఉక్కుపాదమోపుతామని సిఐ రవి అన్నారు. జమ్మికుంట వారసంతలో ఎలాంటి దొంగత నాలు జరగకుండా ప్రత్యేక స్క్వాడ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంతో పాటు గ్రామాలలో ప్రజలు ఇండ్లకు తాళాలు వేసి ఎక్కడ వెళ్లవల్సి వచ్చిన ఆ గ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇచ్చి వెళ్తే ప్రత్యేకదృష్టి సారిస్తామన్నారు. జమ్మికుంట పట్టణ, మండల ప్రజల సహకారంతో శాంతి భద్రతలను కంటికి రెప్పల కాపాడుతామని సిఐ రవి స్పష్టం చేసారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రాణం : ఒడితల ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో వాటి విలువలను గుర్తించి, నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రాణంగా ఉంటూ.. ప్రజలకు సేవకులుగా పనిచేస్తున్నారని, కార్యకర్తలు లేనిదే రాజకీయ పార్టీలకు మనుగడలేదన్న విషయాన్ని గుర్తించే ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ పార్టీఅని, ఐక్యంగా ఉండి పోరాడాలని, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ నాయకులకు, కార్య కర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం హుజురాబాద్‌లో, సాయంత్రం జమ్మికుంట కొత్తపల్లిలో నిర్వహించిన ముఖ్య నేతల, కార్యకర్తల విసృతస్థాయి సమావేశానికి ప్రణవ్, పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డిలు ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు మాట్లాడుతూ రాజకీయాలలో ఓటమి, గెలుపులు సమానంగా స్వీకరించాలని, అప్పుడే నిజమైన నాయకులుగా ప్రజల్లో రాణిస్తారని ప్రణవ్ అన్నారు. హుజు రాబాద్ నియోజకవర్గంలో రేపు జరగబోయే

పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి హుజురాబాద్ నుండి లక్ష ఓట్ల మెజార్టీ తీసుకురావడానికి మనమంత కష్టపడాలని ప్రణవ్‌బాబు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో అహర్నిశలు కష్టపడే నేతలకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రెడ్‌కార్పెట్ పరిచి సిద్ధం చేసిందని ప్రణవ్‌బాబు సమావేశంలో ఉత్తేజపరిచారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడప.. గడపకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రచారం చేయాలని ప్రణవ్‌బాబు దిశనిర్దేశం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు రాజకీయ పార్టీలకు అతీతంగా నిరుపేదలు అర్హులైన లబ్దిదారులు ఆ పథకాలు పొందే విధంగా కృషి చేయవల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీల జోలికి ఎవ్వరు వచ్చిన ఊరుకునేదిలేదని, పార్టీకి కార్యకర్తలే ప్రాణమని, మీ అందరికి నేను అండగా ఉంటానని, నియోజకవర్గ నేతలకు, కార్యకర్తలకు ఒడితల ప్రణవ్ అభయం ఇచ్చారు. దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రేపు దేశంలో ఏర్పడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రణవ్‌బాబు జోస్యం చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతున్నదని, ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది.. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని ప్రణవ్‌బాబు నేతలకు, కార్యకర్తలకు వివరించారు. నేతలు కార్యకర్తలు సమన్వయంతో ఒకతాటిపై నడిచి, ఎన్నికలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో గ్రామాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుని, పార్టీలకు అతీతంగా పనులు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ ఒక్క కార్యకర్త అధైర్యపడవద్దని ప్రజల మనోభావాలను గర్తించాలని, అప్పుడే పార్టీ ముందుకు సాగుతుందని ప్రణవ్‌బాబు



సూచించారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు స్థాయిని దాటి మాట్లాడుతున్నారని, పద్ధతులు మార్చుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారని ప్రణవ్‌బాబు బిఆర్ఎస్ పార్టీ నేతలకు చురకలు అంటించారు.

పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మరాజ్యం ప్రజల కళ్లముందు కనబడుతున్నదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనను అన్ని వర్గాల ప్రజలు హర్షిస్తున్నారని, 10సంవత్సరాలలో ఏ పనులు చేయని.. చేతకాని అనాటి ప్రభుత్వం 72 రోజుల క్రితం పరిపాలన పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీని తూలనాడుతున్నదని ఆయన బిఆర్ఎస్ పార్టీ నేతలను కడిగి పారేసారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు అరికాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య, కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, యండి సలీం, యండి సజ్జు, బొంగోని వీరన్న, ఎర్ర రవీందర్, తూని రవి, మోతె కుమారస్వామి, సలీం, రియాజ్, కరీమాలతో పాటు 5మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి ప్రతిభ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం



జమ్మికుంట, ప్రభాత వార్త: పదవ తరగతి ప్రతిభ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట కమిటి ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రతిభ పరీక్ష న్యూ మిలీనియం పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశ్నాపత్రం రిలీజ్ చేసి పరీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ గా విద్యార్థుల యొక్క సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఇలాంటి పరీక్ష నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి పోటీ పరీక్షలలో విద్యార్థులు చాలా చురుగ్గా పాల్గొని ఉన్న స్థానాలలో ఉండాలని వారు కోరారు. జమ్మికుంట విద్యార్థులు మంచి మార్కులు (10 జిపిఏ) తెచ్చుకొని మండలానికి గొప్ప పేరు తీసుకురావాలని వారు కోరారు. అదే విధంగా న్యూ మిలినియం పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ పరీక్ష ప్రారంభోత్సవాన్ని మా పాఠశాలలో చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ పరీక్ష మా పాఠశాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు సందేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌గా ఎండి అయాజ్ బాధ్యతల స్వీకరణ

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ కమీషనర్‌గా శు క్రవారం ఎండి అయాజ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోరుట్ల, సిరిసిల్ల మున్సిపాలిటీలో చక్కటి అభివృద్ధికి దారులు వేసి, రాష్ట్ర ప్రభుత్వంచే అవార్డులు పొందిన కమీషనర్ అయాజ్, జమ్మికుంట మున్సిపాలిటీని వాటికి ఆదర్శంగా తీర్చిది ద్దుతారన్న ఆశాభావాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, పాలకవర్గ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేసారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈ సందర్భంగా అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డుల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మొదటి ప్రాధాన్యతనిస్తామన్నారు. డ్రైనేజీల పరిశుభ్రత, వీధి దీపాలు, తాగునీరు, రహదారుల పరిశుభ్రతపై దృష్టి సారిస్తామన్నారు. ప్రజల అవసరాలను ఆయా వార్డులలో గుర్తించి, వారికి దీర్ఘకాలం పాటు ఉపయోగపడే అభివృద్ది పనులకు శ్రీకారం చుడుతామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అక్రమ లేఅవుట్లు ఎక్కడ జరిగిన మున్సిపాలిటీ నిబంధనల ప్రకారంగా చర్యలు తీసుకుంటామన్నారు. కొత్తగా విధుల్లో చేరిన అయాజ్‌కు మున్సిపల్, మెప్మా సిబ్బంది పలువురు పలికారు.



## సింగాపూర్‌లో రెండు ఇండ్లలో దోపిడి

**95వేల నగదు.. బంగారం**

**ఎత్తుకెళ్లిన దుండగులు**



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఇదే గ్రామానికి చెందిన మ్యాకల ప్రమీల, తుమ్మ వెంకటరెడ్డి కుటుంబాలు ఇండ్లకు తాళాలు వేసి రెండు రోజుల క్రితం మేడారం జాతరకు వెళ్లారు. ఇది గమనించిన ఇంటి దొంగలో.. బయటి దొంగలో తెలియదు కానీ.. రెండు ఇండ్లలోని తాళాలు పగులగొట్టి, ఇండ్లలో ఉన్న బీరువాలో ఉన్న ప్రమీల ఇంటిలో 65వేల రూపాయల నగదు, 30వేల రూపాయల విలువ గల బంగారం ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. వెంకటరెడ్డి ఇంటిలో దొంగలకు ఏమి దొరకకపోవడంతో ఆ ఇంటిలో ఏ వస్తువు పోలేదు.. ఈ సంఘటనపై హుజురాబాద్ పోలీసులకు సమాచారం అందించగా, ఎస్సై సాంబయ్య పోలీసులు గ్రామానికి చేరుకుని, దొంగతనం జరిగిన తీరు, తాళాలు పగులగొట్టిన తీరును పరిశీలించి, వేలిముద్ర నిపుణులను పిలిపించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామ పరిధిలోని సిసి కెమెరాలను పోలీసులు క్షుణంగా పరిశీలిస్తున్నారు.

## మోడీ గద్దె దిగే వరకు ఐక్య కార్యాచరణ కొనసాగుతుంది

వీణవంక, ప్రభాత వార్త: నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం గద్దె దిగే వరకు కార్మికుల సంఘాల ఐక్య కార్యాచరణ కొనసాగుతుందని సిఐటియు మండల కన్వీనర్, జిల్లా హమాలీ సంఘం అధ్యక్షుడు పిల్లి రవి యాదవ్ అన్నారు. దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో సిఐటియు, హమాలీలు ర్యాలీ నిర్వహించి అనంతరం మండల తహశీల్దార్ తిరుమల రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యాచరణ సత్తా చాటి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ డి. వెంకటేష్, జిపి జిల్లా నాయకులు కండె సదయ్య, కిషన్ రావు, హమాలీ నాయకులు మర్రి రవీందర్, భద్రయ్య, నాగరాజు తో పాటు 100 మంది పాల్గొన్నారు.



## పెద్ద మనుషుల పేరిట డబ్బులు డిపాజిట్ చేయించి..

# పంచాయతీలు చేస్తే ఊరుకునేది లేదు

**– సమస్యలుంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి – కోర్టుల ద్వారా తేల్చుకోవాలి – సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్ రెడ్డి**

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

పెద్ద మనుషుల పేరిట ఇరు వర్గాలతో డబ్బులు డిపాజిట్ చేయించి, పంచాయతీలు చేస్తే ఊరుకునేది లేదని, ఏదైనా సమస్య ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్ రెడ్డి సూచించారు. శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ సంఘంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సమస్యలుంటే ఇరు వర్గాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని, లేకపోతే పెద్ద మనుషుల వద్ద ఎలాంటి డిపాజిట్లు చేయకుండా పరిష్కరించుకోవాలని, ఎవరైనా డిపాజిట్లు చేయాలని ఇరు వర్గాల వారిని ఒత్తిడి చేస్తే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. సమస్యలు సామరస్యంగా పరిష్కారం కానీ ఎడల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, కోర్టుల ద్వారా చట్టబద్ధంగా తేల్చుకోవాలని, అంతేగాకుండా ఇరువర్గాల ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడటం నేరమని అన్నారు. పెద్ద మనుషుల కుల బహిష్కరణ లాంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు పిడి యాక్టులు పెడుతామని హెచ్చరించారు. పిల్లలపై తల్లిదండ్రులు ఓ కంట కనిపెడుతూ ఉండాలని, వారి నడవడికలపై ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, వారు చెడు మార్గంలో పోకుండా చూడాలని, పిల్లలను ముబైల్స్‌కు దూరంగా ఉంచాలని, ల్యాప్ టాప్, ముబైల్ వాడకం సమయంలో ప్రైవసీ పేరిట ప్రత్యేక గదులను కేటాయించడం ద్వారా పిల్లలు చెడు మార్గాల్లో వెళ్లే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ కోసం వారిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమ, నిబంధనలు తప్పక పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. మైనర్లకు వాహనాలు



ఇవ్వడం చట్టపరంగా నేరమని, ఒకవేళ దురదృష్ట వశాత్తు ప్రమాదానికి గురైతే కుటుంబంలో శోకం మిగులుతుందని, వాహనాలను మైనర్లకు ఇవ్వొద్దని, ఒక వేళ ఇస్తే వాహన యాజమాని కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు వారి వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ పేట్లను కలిగి ఉండాలని, ఒకవేళ నెంబర్ ప్లేట లేకపోతే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వసు ్తందని హెచ్చరించారు. కార్యక్రమంలో ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల్లో కార్మికుల వెట్టిచాకిరి

**- గోదావరిఖనిని బొందలగడ్డగా మార్చిన బిఆర్ఎస్**
**- నామమాత్రపు వేతనాలతోనే నలిగిపోతున్న కాంట్రాక్టు కార్మికులు**
**- ప్రభుత్వ జీవో 22ను వెంటనే అమలు పరచాలని డిమాండ్**
**- అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మికులకు కార్మిక చట్టాలు అమలు పరచకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ శుక్రవారం అసెంబ్లీలో గళం విప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతమంతా సింగరేణి బొందల గడ్డగా మార్చిందని ఆయన ఆరోపించారు. సింగరేణి సంస్థలో పర్మినెంట్



కార్మికులకంటే అదనంగా కష్టంగా పడుతూ కనీసం వారి వేతనాలలో 10శాతం కూడా పొంద లేక కాంట్రాక్టు కార్మికులు నలిగి పోతున్నారని ఆయన అన్నారు. సింగరేణి సంస్థలో పర్మినెంట్ ఉద్యోగులు 40 వేల మంది కార్మికులుంటే, కాంట్రాక్టు కార్మికులు దాదాపు 35వేల మంది ఉన్నారని, పర్మినెంట్ కార్మికుల మాదిరిగానే బొగ్గు ఉత్పత్తిలో కూడా కష్టపడి పని చేస్తున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని, వారికి ఎలాంటి చికిత్స సౌకర్యాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం అని చట్టాలు రూపొందించినప్పటికీ ఆ చట్టాలు అమలు కావడం లేదని ఆయన తెలిపారు. జీవో నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని, ఇందు కోసం ప్రస్తుత మంత్రి వర్యులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. కార్మికులు ప్రమాదాల్లో చనిపోతే కూడా వారికి కనీసం నష్టపరిహారం అందడం లేదని, అదే పరిశ్రమలో ప్రమాదాలకు గురై చనిపోయిన సింగరేణికార్మికులకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లిస్తుండగా, ఈ కార్మికులకు కనీసం 5 నుంచి 10లక్షలు కూడా చెల్లించలేదని వాపోయారు. కాంట్రాక్టు కార్మికుల దయనీయ పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి, వారికి కనీస సౌకర్యాలు కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్ల కాలంలో ఓపెన్ కాస్టులు ఏర్పాటు చేసి గోదావరిఖనిని బొందల గడ్డ మార్చిందని ఆయన అభియోగించారు. గోదావరి ఒడ్డున ఉన్న కార్మికులకు కనీసం తాగడానికి నీళ్ల లేవని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే డిగ్రీలు, పిజిలు చదివిన విద్యార్థులు కూడా కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తూ ఈ ప్రాంతంలో నిరుద్యోగులుగా ఉన్నారని, ఇక్కడి నిరుద్యోగ సమస్యలపై వివరించారు. కార్మికులకు కనీసం సౌకర్యాలను మెరుగు పరిచేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆటో కార్మికులకు ప్రభుత్వం ఉపాధి చూపించాలి

**– ప్రధాన రహదారిపై బైఠాయింపు, రాస్తారోకో**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

ఆటో నడుపుకుంటూ ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులకు ప్రభుత్వం శాశ్వత ఉపాధి కల్పించాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు బండి యోగేందర్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ కార్మికులకు ప్రభుత్వం ఉపాధిని చూపించాలని శుక్రవారం కార్మికులు, ప్రధాన రహదారిపై బైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆటో యూనియన్ కార్మికులకు మద్దతు పలికారు. నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం చేపట్టడం వల్ల ఆటోలకు ఎలాంటి కిరాయిలు లేవని అన్నారు. దీంతో ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు తీవ్రంగా ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బతుకులు మారుతాయని అనుకుంటే రోడ్డున పడ్డ పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రతి నెల ఆటోలకు కట్టాల్సిన



ఇఎంఐలు కట్టలేక ఫైనాన్స్ కంపెనీలు ఆటోలను సీజ్ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్‌లను గుర్తించి ఉపాధి కల్పించాలని అన్నారు. లేకపోతే ఆటోలను రోడ్లపైనే తగలబెట్టే పరిస్థితి నెలకొంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, గూడూరి ప్రవీణ్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదం

**– సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్ రెడ్డి – ఎల్లమ్మ దేవాలయం వద్ద సిసి కెమరాలను ప్రారంభించిన డీఎస్పీ**



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహద పడుతాయని సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన నాలుగు సిసి కెమరాలను ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డీఎస్పీ ఉదయ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరం జరిగినప్పుడు ఆ ప్రాంతంలో సిసి కెమరాలు ఉంటే వాటి ద్వారా కేసులోని నిందితులను గుర్తించవచ్చని, తద్వారా కేసులను త్వరగా చేధించవచ్చని తెలిపారు. అంతేగాకుండా సిసి కెమరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని తెలిపారు. ఒక సిసి కెమరాల వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమరాలను ఏరా ్పటు చేసుకోవాలని, వ్యాపారులు దీనికి సహకరించాలని కోరారు. ఎల్లమ్మ గుడి ఆవరణలో సిసి కెమరాలను ఏర్పాటు చేసిన గౌడ సంఘం నాయకులను ఈ సందర్భంగా డీఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో పిసి రాజశేఖర్, హెచ్‌జి శంకర్, చీకోడ్ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో త్వరలో మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్య నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి ప్రాంతా యువతీ, యువకులు ఈ శిక్షణకు అర్హులని వారు తెలిపారు. సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ ఆఫ్‌స్కిల్ డెవలప్‌మెంట్ అండర్ ఎంటర్ ప్రెన్యూర్షిప్, తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట అండర్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ సహకారంతో మొత్తం 8 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఒక్కొక్క బ్యాచ్‌కు 20 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, బెల్లంపల్లి, రామగుండం రీజియన్ పరిధిలోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, ఆర్జీ 1, 2, 3, ఎపిఎ, భూపాలపల్లి ఏరియాలకు చెందిన 18 నుంచి 42 ఏళ్ల వయసున్న యువతీ, యువకులు తమ దరఖాస్తులను సమీప ఎంవిటిసిలో నేరుగా సమర్పించాలని తెలిపారు.

## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

**– ఎంపిపి లావణ్య**

**చందుర్తి, ప్రభాతవార్త.**



ప్రభుత్వ వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపిపి బైరగోని లావణ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఆసుపత్రిఓల రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సంబంధించి అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఆసుపత్రి నిర్మా ణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు పాల్గొన్నారు.

# ఎంపిడిఒకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిటిసిలు

రామడుగు ప్రభాతవార్త: మండల అభివృద్ధి అధికారిగా కొత్తబాధ్యతలు చేపట్టి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చిన సంగి రాజేశ్వరిని ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎంపిటిసి సభ్యులు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ మాట్లాడుతూ రామడుగు మండలాన్ని ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో అన్ని రంగాల్లో గ్రామాలను అభివృద్ధి పనులు చేసి కరీంనగర్ జిల్లాలో మొదటి స్థానంలో నిలుపాలని కోరారు. ఈ



కార్యక్రమంలో వైస్ ఎంపిపి పురెల్ల గోపాల్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, ఎంపిటిసిలు గుర్రం దేవిక రాజశేఖర్, వంచ మహేందర్ రెడ్డి, నాయకులు కనకం కనకయ్య, సూపరింటెంట్ రాజేష్ నాయక్, ఎపిఒ రాధ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శ్రీమాన్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాన్ గెజిటెడ్ ఉద్యోగుల నిరసన

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి మండల కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో నాన్ గెజిటెడ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ మేరకు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జాతీయ సమైఖ్య పిలుపు మేరకు వారు ఈనిరసన కార్యక్రమాన్ని చెపట్టారు. సిపిఎస్ రద్దు ఆదాయ పన్ను పరిమితి పెంపు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ డిమాండ్లతో వారు భోజనవిరామ సమయంలో నల్లబ్యాడ్జీలను ప్రదర్శించి ప్లాకార్డ్సు ప్రదర్శించి నిరసన తెలిపారు. డిప్యూటి



తహసీల్దార్ శ్రీనివాస్, యూనియన్ అధ్య క్షులు కామ సతీష్, కార్యదర్శి లవకుమార్, అసోసియేట్ అధ్యక్షులు గిరధర రావు, నాగరాజు, మోహన్‌రెడ్డి, వెంకటేశం, సురేష్, అశోక్, రేణుకుమార్, రాజ్‌కుమార్, ఖాదిర్, రాజశేఖర్, వనిత, సంగీత, పలువురు సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలి

-పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శనం

మానకొండూర్, ప్రభాతవార్త : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్తును రూపొందించుకోవచ్చని అన్నారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.సుదర్శనం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి



పోషకాహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా జీవిస్తామని, అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. బాల వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొట్ల కిషన్, డాక్టర్ అలేఖ్య, అంగన్వాడీ సూపర్‌వైజర్స్ వెంకటలక్ష్మి, అరుణ, ఏఎస్సై భాస్కరరావారి, పంచాయతీ సెక్రటరీ దయాకర్‌రావు, శ్రీనివాస్, సీఏలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రతిభ పాటవ పోటీలకు విశేష స్పందన

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్



చొప్పదండి ప్రభాతవార్త: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చొప్పదండి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రశ్నవళిని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, స్కూల్ ప్రిన్సిపాల్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష విజయవంతం అయిందని, జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పరీక్షకువిశేష స్పందన వస్తుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థుల కోసం పోరాడటమే కాదు వారిలో సృజనాత్మకతను బయటకు తీసేవిధంగా వారు రాయబోయేఇ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారికి ఈ పరీక్ష మంచి మార్గాన్ని చూపుతుందని అన్నారు. విద్యార్థులు మానసికంగా బలపడాలని ఎలాంటి పోటీ పరీక్షలు ఎదురు అయిన వాటిని ఎదుర్కొని విజయం సాధించాలని కాంక్షించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందించాల్సి న విజయమని విద్యార్థుల కోసం మంచి ప్రయత్నాలు చేయడం అంటే అది చాలా అద్భుతమైన విజయమని అన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం నిరంతరం ఇలాంటి మంచి కార్యక్రమం తీసుకోవాలని దానికి విద్యార్థుల నుండిమీ విద్యార్థి సంఘానికి మద్దతు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అసంపెల్లి వినయ్‌సాగర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియూ అధ్వర్యంలో దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్



చొప్పదండి ప్రభాతవార్త: దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో సిఐటియూ హమాలీ మున్సిపల్ పవర్‌లోన్ ఆటో డ్రైవర్ల సంఘాల ఆద్వర్యంలో చొప్పదండి మండల కేంద్రంలో ఎన్టీర్ విగ్రహం వద్ద నుండి అంబెద్కర్ విగ్రహం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యాక్షులు యు. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గోని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన పేద ప్రజలకు కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా రైతులను మూడు నాలుగు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతుల బతుకులు ఆగం చేసింది. అదేవిధంగా కార్మికులకు పూర్వకాలంలో పోరాడి సాధించుకున్న 39 చట్టాలను గురించి నాలుగు లేబర్ కోట్లు తీసుకువచ్చింది. దీనివలన కార్మికుల బతుకులు ఆగమైపోతున్నావని, అధికారంలోకి రాకముందు సమస్యలు పరిష్కారిస్తామని, కనీస వేతనాలు అమలు చేస్తానని, పిఎఫ్ సౌకర్యాలు కల్పిస్తానని సకల జనులకు సబ్బంద కార్మిక వర్గానికి ఆదుకుంటానని, కోటి ఉద్యోగాలు సంవత్సరానికి ఇస్తానని చెప్పిన బిజెపి ప్రభుత్వం ముఖం చాటేసి ఎన్నికల్లోకి రాబోతుంది. కావున సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వాన్ని గద్ద దించడానికి సబ్బంద కార్మిక వర్గం పూనుకుంటుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు కుమార్, కనుకయ్య, శేఖర్, సింబయ్య, పవర్‌లూమ్ సంఘం పవర్‌లూమ్ కార్మిక సంఘం నాగభూషణం, కృష్ణహరి, నరసింహం, మున్సిపల్ కార్మిక సంఘం శంకర్, అమర్, అంజి, మల్లేశంతో పాటు 150 మంది పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ఎంపిడిఒను సన్మానించినా కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి ఎంపిడిఒగా నూతనంగా పదవీ బాధ్యతలు చెపట్టిన వేణుగోపాల్‌రావును కాంగ్రెస్ నేతలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ రాజగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, మాజీ సర్పంచ్‌లు చిలుక లింగయ్య, సుధాకర్ గౌడ్, నాయకులు నిజానపురం చందు, కొత్తూరి మహేష్, మునిగాల రాజేందర్, సంబోజి సునిల్, కోలపురి శ్రీకాంత్, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్, వెదురుగట్ట గ్రామాలలో స్నేహిత



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిదిలోని రుక్మాపూర్, వెదురుగట్ట పాఠశాలలో స్నేహిత ఆవేర్నెస్ కాంపెయిన్ ఆన్ సేఫ్ చైల్డ్ హుడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి చిలుక రవీందర్ హాజరై మాట్లాడుతూ బాలికలు ఎదుర్కుంటున్న వేధింపులు, ఆకతాయిలతో ఎదుర్కోంటున్న సమస్యలు, సెల్‌ఫోన్ వాడటం వల్ల నష్టాలు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని విద్యార్థుల్లో అవగాహన పెంపొందించారు. కవితదేవి డిసిపిఒ మాట్లాడుతూ సమాజంలో బాలికలపై జరుగుతున్న మోసపూరితమైన అగత్యాల నుండి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, విద్యార్థులకు వివరముగా తెలిపారు. 1099 చైల్డ్ హెల్ప్‌లైన్ పై అవగాహన కల్పించారు. బ్లాక్‌మెయిల్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎ. వేణుకుమార్, మండల మెడికల్ ఆఫీసర్ డా. శైలెంద్ర, డిసిపిఒ అధికారి కవితదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, షీటీమ్ అధికారి స్వప్న, గ్రామ పంచాయితి సెక్రటరీలు మహితాబ్,శ్రీనివాస్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయురాలు జి. శ్రావణి, ఉపాధ్యాయులు సి.ఆర్.పి.లు సురేందర్, విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్ట్

-- 33 మోటార్లు స్వాధీనం

-- ఎస్పి అఖిల్ మహాజన్

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం అంతర్ జిల్లా దొంగల ముఠా ను అరెస్ట్ చేసినట్లు ఎస్సి అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఎస్పి వెల్లడించిన వివరాల ప్రకారం... వ్యవసాయ పొలాల వద్ద ఉన్న కరెంటు మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురిని అరెస్ట్ చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లో ఇప్పటి వరకు 17 కేసులు నమోదు అయ్యాయని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం



జోగాపూర్ గ్రామానికి చెందిన అజ్గర్ పాషా, వేములవాడ కు చెందిన నీలం మౌనిష్, దండు శ్రీకాంత్, వరంగల్ జిల్లా కొత్తగూడ మండలం వెలుబెల్లి గ్రామానికి చెందిన బాసవేణి నాగరాజులు జల్సాలు, ఈజీ మనీ కోసం దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. జిల్లాలోని వేములవాడ, వేములవాడ రూరల్, చందుర్తి, బోయినపల్లి మండలాల్లో 33 మోటార్లను 5 కార్లలో దొంగలించినట్లు వెల్లడించారు. దాదాపు మోటార్ల విలువ 4,78,000 ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో కామారెడ్డి వెళ్ళి మోటార్లను విక్రయించడానికి వెళ్తున్న క్రమంలో శుక్రవారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామ శివారులో కార్లను తనిఖీ చేయగా వారు పట్టుబడినట్లు తెలిపారు. ఈ మేరకు దొంగతనానికి పాల్పడిన మోటార్లు, వాడిన కార్లు, సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న కామారెడ్డి కి చెందిన సొహైల్ అనే వ్యక్తిని త్వరలో పట్టుకుంటామన్నారు. చాకచాక్యంగా వ్యవహరించి పై నిందితులను పట్టుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పి అభినందించి రివార్డు అందజేశారు. ఎస్పి వెంట డిఎస్పి నాగేంద్ర చారి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి, సిబ్బంది ఉన్నారు.

వేములవాడ వార్త

## ఫాజుల్ నగర్ చేరిన గోదావరి ఎల్లంపల్లి నీరు

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ ప్రాజెక్టులోకి ఎల్లంపల్లి నీటిని అధికారులు విడుదల చేయగా రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. వరినాట్లు వేసుకున్న రైతన్నలు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకుని నీటిని విడుదల చేయించగా ఆయనకు ఆయా గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రంగు వెంకటేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, బొడ్డు రాములు, బండ శ్రీనివాస్, సంపత్, సురేష్, గుడిసె రాజేంద్ర ప్రసాద్, పొన్నం సత్యం గౌడ్, వంగపల్లి మల్లేశం, రొండి రాజు, కొండవేని తిరుపతి, గుడిసె శంకర్, మోతి తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయానికి నిధులు ఇవ్వండి

-- అసెంబ్లీలో గళం విప్పిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన మల్యాల మండలం లోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. చొప్పదండి నియోజకవర్గంలోని వివిధ సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే సత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిన నేపథ్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయానికి గత ఏడాది క్రితం సిఎంగా ఉన్న కేసీఆర్ కొండగట్టుకు వచ్చినప్పుడు 100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని అన్నారు. కాగా నియోజకవర్గ



పరిధిలో గత ఏడాది కురిసిన భారీ వర్షాల మూలంగా రోడ్లు, వంతెనలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఈ ఏడాది వర్షాలు రాకముందే వాటి మర్మత్తులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. కాగా నియోజక వర్గ పరిధిలోని పలు సమస్యలపై ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## నేత్రదాత పరుపాటి వెంకట రెడ్డి సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన నేత్రదాత పరిపాటి వెంకట రెడ్డి సంస్మరణ సభను ఇందుర్తిలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భీష్మాచారి మాట్లాడుతూ... మండలంలోని ఇందుర్తి గ్రామంలో మొదటిసారిగా ఇద్దరికి చూపును ప్రసాదించడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. వచ్చిన బంధు మిత్రులకు ముఖ్య అతిధిగా వచ్చిన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రావణ్ కుమార్ అవయవ, దేహ, నేత్ర దానాలపై అవగాహన కల్పించారు. నేత్రదానంతో ఇద్దరి



అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు ఉమాపతి రెడ్డి, దేవేందర్ రెడ్డిలకు జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతం మల్లేశం, అల్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి ఎస్ఐగా అశోక్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల పరిధిలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చిన జి. అశోక్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ ఎన్. శ్రీధర్ జాలపల్లికి వెళ్ళగా సుల్తానాబాద్ లో విధులు నిర్వహిస్తున్న అశోక్ రెడ్డి ఇక్కడికి బదిలీ పై వచ్చి శుక్రవారం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ...శాంతి భద్రతలను రక్షించే విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని, నిబంధనలు అధికమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారన్నారు.

## గృహజ్యోతి లబ్ధిదారుల నమోదు పరిశీలించిన ఏడిఈ

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు గృహ వినియోగదారులకు ఉచిత కరెంట్ లబ్ధిచేకూర్చేందుకుగాను ప్రజాపాలన దరఖాస్తులను విద్యుత్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో విద్యుత్ సబ్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ బాలలింగం ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు గ్రామపంచాయతీలో అందజేసిన దరఖాస్తు ఫారాలతో పాటు వాటి నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఈ బాల లింగం మాట్లాడుతూ.... ఈ పథకం ద్వారా లబ్ధి పొందుటకు గాను అర్హులైన వారు స్థానిక విద్యుత్ రెవెన్యూ అకౌంట్స్ అధికారి కార్యాలయం లేదా సంబంధిత విద్యుత్ సహా ఇంజనీర్ కు వివరాలు తెలపాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు తమ దరఖాస్తుల వివరాలను అందజేశారు.



## చిన్నారి గుండె చికిత్సకు యూత్ కాంగ్రెస్ టీం చేయూత

**మల్యాల, ప్రభాత వార్త:** కొడిమ్యాల మండల కేంద్రంకు చెందిన నాలుగు నెలల చిన్నారి గుండె సంబంధిత వ్యాధీతో బాధపడుతుండగా విషయం తెలుసు కున్న మల్యాల మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం చిన్నారి గుండె చికిత్స నిమిత్తం యువజన కాంగ్రెస్ తరపున ఆరువేల రూపాయలను చిన్నారి తల్లికి అందజేశారు. చిన్నారికి ఎటువంటి సహాయం చేయడానికి అయినా తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు ముత్యపు శంకర్, నాయకులు సొంత ప్రకాష్ రెడ్డి, నక్క అనిల్ పాల్గొన్నారు.



## పోస్టల్ సర్వీసులు ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



స్థానిక భూమ్ నగర్లోని మాతృశ్రీ కామన్ సర్వీస్ సెంటర్లో పోస్టల్ సర్వీసులు స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్ సర్వీసులు ప్రారంభం అయ్యాయి. ఈమేరకు పెద్దపల్లి సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ పసునూరి ప్రభాకర్ ఇన్స్పెక్టర్ అరికాల నరేష్ సేవలను ప్రారంభించినట్లు శుక్రవారం తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు అందరూ వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్వీస్ సెంటర్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కంచి నాగరాజు, డిఎల్ఇ నగునూరి శ్రీనివాస్, సందీప్, కరుణాకర్, సంధ్యా, కీర్తన, రేణుక, అనిత తదితరులున్నారు.

# మంథని మున్సిపల్‌లో అవినీతి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాం

## - మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో మున్సిపల్‌ను అభివృద్ధి చేస్తాం

**- మంథని మున్సిపల్ కౌన్సిలర్లు**

<u>మంథని - ప్రభాతవార్త</u>



మంథని మున్సిపాలిటిలో గత నాలుగు సంవత్సరాల నుండి నియంతృత్వ పాలనతో పాట అవినీతి పాలన కొనసాగిందని దీనితో మంథని పట్టణం ఏమాత్రం అబివృద్ధికి నోచు కోలేదని కేవలం బిఆర్ఎస్ పార్టీ వారు మాత్రమే అభివృద్ధి చెందారని అవినీతి నియంతృత్వ పాలన పైన విరక్తి చెంది తాము మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లను అవిశ్వాసం పెట్టి తొలగించి మంథని ప్రజలకు మంచిరోజులు తీసుకవచ్చామని మున్సిపల్ కౌన్సిలర్లు పెండ్రు రమ సురేష్‌రెడ్డి, సీపతి బానయ్య అన్నారు. శు క్రవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాణం నెగ్గిన అనంతరం వారు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మంథని మున్సిపల్ చైర్‌పర స్‌గా ఉన్న పుట్ట శైలజ పూర్తిగా నియంతృత్వ పాలన సాగించారని కౌన్సిలర్లకు ఏలాంటి సమాచాంర ఇవ్వకుండా ఏకచత్రాధిపత్యంగా వ్యవహరించారని వారు అన్నారు. వార్డుల్లో ఏలాంటి అభివృద్ధి పనులు చేయటం లేదని చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులతో మున్సిపల్ లోని అభివృద్ధి పనులు చేయిస్తూ జేబులు నింపుకుంన్నారని వారు అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అవినీతికి నియంతృత్వ పోకడలకు విరక్తి చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు 7గురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారని అన్నారు. ప్రస్తుతం మంథని మున్సిపల్ చైర్సపర్సన్ పుట్ట శైలజ, వైస్‌చైర్మన్ అరెపల్లి కుమార్‌లను పదవిలనుండి తొలగించటంతో మంథని మున్సిపల్‌లో రాక్షస పాలన పోయిందని ప్రజలు సంతోషంగా ఉన్నారని వారు అన్నారు. మంథని మున్సిపల్ ప్రజలకు నేటి నుండి మంచి రోజులు వస్తా యన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహాకారంతో మంథని మున్సిపాలిటికి అధిక మొత్తంలో నిదులను మంజూరు చేయంచు కుని మంథని మున్సి పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. నాలుగు సంవత్సరాల్లో మున్సిపాలిటిలో జరిగిన అభివృద్ధి కన్నా సంవత్సర కాలంలో దానికన్న ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వికె రవి, గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మ, వేముల లక్ష్మి సమ్మయ్య, చొప్పకట్ల హన్మంత రావు, కుర్ర లింగయ్యతో పాటు డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సోషల్‌మీడియా ఇంచార్జీ జన్మదిన వేడుకలు

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>



పెద్దపల్లి జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటిలో అవిశ్వాసం నెగ్గిన అనంతరం కేక్‌కట్ చేసి టపాకాయలు కాల్చారు. ఈ సందర్భంగా మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస , కాంగ్రెస్ నాయకులు భండారి ప్రసాద్, పర్శవేన మోహన్‌యాదవ్, కౌన్సిలర్లు పెండ్రు రమ సురేష్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, పోలు శివ, మంథని శ్రీనివాస్, గోటికార్ కిషన్, కుడుదుల వెంకన్నతో పాటు పలువురు కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వశమైన మంథని మున్సిపాలిటి

**- నాలుగేళ్ల బిఆర్ఎస్ పాలనకు తెరదించిన కౌన్సిలర్లు**

**- మంథనిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

<u>మంథని - ప్రభాతవార్త</u>

మంథని మున్సిపాలిటిలో నాలుగు సంవత్సరాల బిఆర్ఎస్ పాలనపైన విరక్తి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసంపెట్టి ముని స్పల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌ను పదవినుండి తొలగించ టంతో ఎట్టకేలకు మంథని మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ వశమైంది. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో పాటు వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ పైన 9మంది కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం శుక్రవారం నెగ్గటంతో మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు జరుపుకుంది. బిఆర్ఎస్ పార్టీనుండి 7గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కౌన్సిలర్లు 2 కలసి మొత్తం 9మంది అవిశ్వాసం పెట్టి ట వారిని పదవులనుండి తొలగించారు. అవిశ్వాసం నెగ్గిన వెంటనే మంథని మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బానాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా వెళ్లి పట్టణంలోని శ్రీపాదచౌక్ వద్ద ఉన్న మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. అక్కడి నుండి అంబేడ్కర్ చౌరస్తావద్దకు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పిం చారు. నాలుగ సంవత్సరాల అవినీతి పాలన అంతమై పోయిందిన ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఇకనుండి మంథని మున్సిపల్‌లో ప్రజాపాలన ఏర్పడనున్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్,



సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కౌన్సిలర్ పెండ్రు రమ సరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 9మంది కౌన్సిలర్లు, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పోలు శివ, బండారి ప్రసాద్, ఆజీంఖాన్, పర్శవేన మోహన్‌యాదవ్, జాగరి సదానందం, జమీల్‌హామ్మద్, సోషల్ మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంథని బిఆర్ఎస్ శ్రేణుల్లో నైరాశ్యం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని కాపాడుకోలేని బిఆర్ఎస్**

<u>మంథని - ప్రభాతవార్త</u>



గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎదురులేని విధంగా మంథని లో వ్యవహరించిన బిఆర్ఎస్ పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో మంథనిలో బిఆర్ఎస్ పార్టీ క్రమక్రమంగా బలహీన పడటంతో పాటు పార్టీ కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. మంథని బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీ పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మదు సతీమణి పుట్ట శైలజ మంథని ముని స పల్ చైర్‌పర్సన్‌గా ఉండగా అవిశ్వాస నుండి ఆమెను పుట్ట మదు కాపాడలేక పోయారు. మంథని మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ నుండి చేజారి కాంగ్రెస్ పార్టీ చేతిలోకి వెళ్లింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పారీ అధికారంలోకి రావటంతోత పాటు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కీలక భాద్యతలు చేపట్టడంతో మంథని లోని బిఆర్ఎస్ నాయకులు ఒక్కొక్కరిగా ఆపార్టీని వీడి కాంగ్రెస్ పార్ట లో చేరుతున్నారు. సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో చేరికలు ప్రారంబం కాగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 7గురు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి ఏకంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజను పదవినుండి తొలగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వార మంథని పట్టణంలో పార్టీకి గట్టి పట్టుఉండగా నేడు మున్సిపాలిటి కాంగ్రెస్ పార్ట వంశం కావటంతో ఇక మున్సిపాలి పరిధిలో బిఆర్ఎస్ పార్టీ రోజురోజుకు మసకబారే అవకాశాలు ఉన్నాయి. జిల్లా పరిషత్తు చైర్మగా ఉన్న పుట్ట మధు తన బార్య మున్సిపల్ చైర్‌పర్సన్ సీటును కాపాడుకోలేక పోవటంతో తమకు ఏవిధంగా అండగా ఉంటాడని బిఆర్ఎస్ శ్రేణుల్లో నైరాశ్యం ఏర ్పడింది. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి మరిన్ని చేరికలు ఉండే అవకాశం ఉంది.

# బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

**మంథని మున్సిపల్‌చైర్‌పర్సన్‌పై నెగ్గిన అవిశ్వాసం**

**- అవిశ్వాసంలో పాల్గొన్న 9మంది కౌన్సిలర్లు**

<u>మంథని - ప్రభాతవార్త</u>

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసంపైన శుక్రవారం ఆర్డీవో హనుమనాయక్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అవిశ్వాస తీర్మాణానికి అనుకూలంగా 9మంది కౌన్సిలర్లు చేతులు ఎత్తటంతో అవిశ్వాస తీర్మాణం నెగ్గిందని ఆర్డీవో హనుమనాయక్ ప్రకటించారు.



దీనితో మున్సిపల్ చైర్‌పర్సన్ గా పుట్ట శైలజ, వైస్ చైర్మన్‌గా ఆరెపల్లి కుమార్‌లు తమ పదవులను కోల్పోయారు. ఈనెల 1వ తేదీన జిల్లా కలెక్టర్‌కు మంథని మున్సిపల్‌కు చెందిన 9మంది కౌన్సిలర్లు అవిశ్వాసంపైన నోటీసు ఇవ్వగా దీనిపైన ఈనెల 16న అవిశ్వాసంపైన ప్రత్యే సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవోను ప్రత్యేక అధికారిగా నియమించారు. కాగా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో 13మంది కౌన్సిలర్లకు గాను 9మంది కౌన్సిలర్లు హాజరైనారు. దీనిలోఅవిశ్వాసానికి అనుకూలంగా పెండ్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సీపతి బానయ్య, వికె రవి, కొట్టె పద్మ, గుండా విజయలక్ష్మి, వేముల లక్ష్మి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్‌లు చేతులు ఎత్తటంతో అవిశ్వాసం నెగ్గినట్లుగా ఆర్డీవో ప్రకటించారు. దీనితో నాలుగు సంవత్సరాల అనంతరం చైర్‌పర్సన్‌గా పుట్ట శైలజ, వైస్ చైర్మన్‌గా ఆరెపల్లి కుమార్‌లు తమ పదువులు కొల్పోవలసి వచ్చింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి పాల్గొ న్నారు. ఏలాంటి సంఘటనలు జరుగకుండా మంథని సిఐ రాజుగౌడ్, ఎస్సై వెంకట కృష్ణ, మదుసూదన్‌రావు, రాణి వర్మ బందోబస్తు నిర్వహించారు.



# ఎంపీ నియోజక వర్గానికి ఎన్ని నిధులు తెచ్చారు

– శ్వేత పత్రం విడుదల చేయాలి
– సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు మాట్ల మధు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
కరీంనగర్ ఎంపీ నియోజక వర్గానికి ఐదు సంవత్సరాల కాలంలో ఎన్ని నిధులను తీసుకు వచ్చారనే దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ని సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు మాట్ల మధు ప్రశ్నించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. నిన్నటి రోజు ప్రజాహిత యాత్రలో పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ మాజీ సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే కెటిఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఎంపీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు సిరిసిల్ల నియోజక వర్గానికి ఎన్ని నిధులు మంజూరు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. లేదంటే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్న గ్రామ పంచాయతీలకు విడుదల చేయాల్సిన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారమే నిధులు మంజూరు చేశారే తప్పా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఏమీ కేటాయించలేదని గుర్తు




చేశారు. ఇక నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, ప్రజాప్రతినిధులపై బిజెపి నాయకులు అవాక్కులు, చెవాక్కులు చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు చంటి, చిరంజీవి, సిద్ధన్న, శ్రీనివాస్, అమరేందర్ రావు తదితరులున్నారు.

## పోస్టల్ సర్వీసులు ప్రారంభం



పెద్దపల్లి, ప్రభాతవార్త.
స్థానిక భూమ్ నగర్‌లోని మాతృశ్రీ కామన్ సర్వీస్ సెంటర్‌లో పోస్టల్ సర్వీసులు స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్ సర్వీసులు ప్రారంభం అయ్యాయి. ఈమేరకు పెద్దపల్లి సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ పసునూరి ప్రభాకర్ ఇన్‌స్పెక్టర్ అరికాల నరేష్ సేవలను ప్రారంభించినట్లు శుక్రవారం తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు అందరూ వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్వీస్ సెంటర్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కంచి నాగరాజు, డిఎల్ఇ నగునూరి శ్రీనివాస్, సందీప్, కరుణాకర్, సంధ్యా, కీర్తన, రేణుక, అనిత తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల డిఎస్పీ



జగిత్యాల బ్యూరో్,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లాకు బదిలీపై వచ్చిన డిఎస్పీ రఘుచందర్ శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు



ముస్తాబాద్, ప్రభాతవార్త.
ముస్తాబాద్ మండలం కొండాపూర్ చెందిన తాటిపల్లి భాను గురువారం మండలంలోని నామాపూర్ గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో మార్గం మధ్యన రాంరెడ్డిపల్లె గ్రామం వద్ద రోడ్డుపై ఉన్న రాయిని తప్పించబోయి అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ రోడ్డు ప్రమాదంలో భాను తలకు తీవ్రమైన గాయం తగిలింది. ఆయన ప్రస్తుతం కరీంనగర్‌లోని మైయుక ప్రైవేట్ న్యూరో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. భానును పరీక్షించిన వైద్యులు తలకు బలమైన గాయం కావడంతో బ్రెయిన్‌లో బ్లడ్ అధికంగా క్లాట్ అయిందని నిర్ధారించి, వెంటనే ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. అయితే ఈ ఆపరేషన్‌కు సుమారు 5లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలపడంతో రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న ఆ నిరుపేద కుటుంబం ఆపరేషన్ చేయించేందుకు డబ్బులు లేక ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. అతనికి 3 సంవత్సరాల పాప కూడా ఉంది. దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కుటుంబ సభ్యులు ముక్తకంఠంతో కోరుతున్నారు. సహాయం చేయదలచిన వారు నేరుగా గానీ, ఫోన్ పే నెంబర్ 9502791765కు సహాయం చేయాలని కోరారు.


## బోర్ మోటార్ ప్రారంభం



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక పక్కన ప్రెస్‌క్లబ్ నూతన భవన నిర్మాణం వద్ద జెడ్పి నిధులు రెండు లక్షల రూపాయలతో వేసిన బోరు మోటార్‌ను కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, జడ్పిటిసి పుర్మాని మంజుల లింగారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అడగగానే వెంటనే స్పందించి బోరుమోటార్‌ను అందజేసిన జడ్పిటిసికి, బోర్‌ను ప్రారంభించిన కేకే మహేందర్ రెడ్డికి ప్రెస్‌క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రంగు శ్యాం, సహాయ కార్యదర్శి దుబ్బాక రాజు, గౌరవ సలహాదారులు పిల్లి శ్రీనివాస్, వెంగల శ్రీనివాస్, క్లబ్ సభ్యులు శ్రీకాంత్, బాలు, శేఖర్, మధు, ప్రశాంత్, శ్రీనాథ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, జిల్లా నాయకులు వైద్య శివ ప్రసాద్, లింగాల భూపతి, చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము, మునిగల రాజు, భరత్, పరుశ రాములు, మిరాల శ్రీనివాస్ యాదవ్, గుగ్గిళ్ల శ్రీకాంత్, చెన్నమనేని ప్రశాంత్, సుద్దాల కరుణాకర్, బండి పరశురాములు, మల్లేశం, సామల గణేష్, సామల రమేష్, రంగు శ్రీనివాస్, వార్డు మెంబర్ సుద్దాల అరుణ శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## దొంగల బీభత్సవం

– మళ్లీ మూడు ఇండ్లలో చోరీ



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండలంలో దొంగలు విజృంభిస్తున్నారు. వారం రోజులు గడవక ముందే మళ్లీ దొంగతనాలకు పాల్పడ్డారు దొంగలు. తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామ శివారులోని లక్ష్మీపూర్ కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున తాళాలు వేసిన ఇళ్లలో దొంగలు మూడు ఇండ్లలో చోరీలకు పాల్పడ్డారు. పసుల నర్సయ్య ఇంటిలో అర తులం బంగారం, 20తులాల వెండి ఆభరణాలు, రూ.9వేల నగదు, అట్టెల నర్సయ్య ఇంటిలో రూ.3వేల నగదు, పసుల మల్లేశం ఇంటిలో దొంగలు చొరబడి వస్తువులను చిందర వందరగా పడేసి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. వరుస దొంగతనాలతో గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రిళ్ల ఇళ్లకు తాళాలు వేసి వెళ్లాలంటే భయపడుతున్నారు.

## భయాందోళనలో సుల్తానాబాద్ గ్రామ ప్రజలు

– పాతవాడలో 9 మంది గుండె పోటుతో మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పాత జెండా వీధిలో ఇటీవల ఒకరి తర్వాత ఒకరు 9 మంది మృతి చెందారు. మొదట సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రౌతు రవీందర్ గుండె పోటుతో మృతి చెందగా, పెద్ద కర్మ కాక ముందే, ముస్లిం యువకుడు రాహిల్ ఆర్థిక ఇబ్బందులతో, రామకృష్ణ శర్మ, పల్లా అహల్య, నాలుమాసు భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, కొమురెల్లి నారాయణ, మేర చందు, ముత్యం రమేష్, వీళ్లంతా గుండెపోటుతో అకాల మరణం చెందారు. స్వప్న కాలనీకి చెందిన మాటేటి గట్టయ్య సైతం గుండె పోటుతో మృతి చెందారు. వీరంతా ఒకరు చనిపోయిన తరువాత పెద్ద కర్మ కాక ముందే మళ్లీ ఒకరు చనిపోవడం సుల్తానాబాద్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇంకొందరు ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు.

## రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను సవరించాలి




వేములవాడ, ప్రభాతవార్త.
కేంద్రం రైతు కార్మిక చట్టాలను సవరించాలని వేములవాడ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గుర్రం అశోక్ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తూ పని భద్రత కల్పించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు భారీ సంఖ్యలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, ఎఐటియుసి నాయకులు రాములు, సిఐటియు నాయకులు, కార్మిక సంఘం నాయకులు, అన్ని సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణికి కొత్త గనులు కేటాయించి సంస్థను కాపాడండి



గోదావరిఖని, ప్రభాతవార్త.
సింగరేణికి కొత్త గనులు కేటాయించి సంస్థను కాపాడాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక సమావేశానికి హాజరైన కోల్ సెక్రటరీ అమృత లాల్ మీనాను ఆయన కలిసి వినతి పత్రాన్ని అందజేయడంతోపాటు కంపెనీ భవిష్యత్‌పై కొన్ని విజ్ఞప్తులు చేశారు. సింగరేణి సంస్థకు కొత్త గనులను కేటాయించి సంస్థను కాపాడాలని, తద్వారా దాదాపు 40వేల మంది కార్మిక కుటుంబాలను రక్షించిన వారవు తారని, రాష్ట్ర దేశ అవసరాలకు కూడా తగినంత బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం ఏర్పడుతుందని ఆయనకు జనక్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. దీనిపై కోల్ సెక్రటరీ మాట్లాడుతూ సింగరేణి సంస్థను తప్పక రక్షిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని, ఆందోళన చెందాల్సిన అవసరం ఏమాత్రం లేదని హామీ ఇచ్చారు.


## కార్మిక సంఘాల నిరసనలు



గోదావరిఖని, ప్రభాతవార్త.
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గోదావరిఖని లేబర్ కోర్టు వద్ద ఫైలాన్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికైనా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కళ్లు తెరిచి చూడాలని, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, ఎం.దుర్గయ్య, ఎడ్ల రవి కుమార్, ఐ.సాంబయ్య, ఈ.చంద్రయ్య, లద్దూ, పయ్యావుల శ్రీకాంత్, సొన్నాయిల శివ కుమార్, రూపేష్, మద్రి శ్రావణ్, కాసిపేట ధర్మేందర్, బైరి రాకేష్ తదితరులున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు మొండెద్దుల మల్లేష్ మాట్లాడారు. వెంటనే క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పడాల వీరేశం, బేతి రవి, చాట్ల దిలీప్, పంజాల శ్రీనివాస్, పడాల పరుశ రాం, మామిడి రాజయ్య, గాదం భాస్కర్, కట్కూరి జనార్ధన్, అక్కపల్లి శ్రీనివాస్, నస్పూరి సది తదితరులున్నారు.

# చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి నిధుల మంజూరు చేయండి

**- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినతి**



**గంగాధర,ప్రభాతవార్త:** చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.తెలంగాణా రాష్ట్ర ప్రజలకు ఇష్ట దైవంగా కొలిచే కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం,నల్లగొండ నరసింహాస్వామి దేవాలయాలు అభివృద్ధికి నోచుకోలేదని నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.గత ముఖ్యమంత్రి కేసిఆర్ కొండగట్టు దేవాస్థానాన్ని దర్శించి వంద కోట్లు నిధులు ఇస్థానని ఒక్క పైసా అందించలేదని అన్నారు. నియోజకవర్గ చిరకాల వాంఛ లెదర్‌పార్కు చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఎల్లంపెల్లి పైఫ్‌లైన్,ఎస్సా ఆర్‌ఎస్పి కెనాల్‌లో నియోజకవర్గ రైతులు విలువైన భూములు కోల్పోయారని అన్నారు.వరుదకాలువకు తూములు ఏర్పాటు చేయాలని అన్నారు.నారాయణపూర్ బ్యాలెన్సుడ్ రిజర్వాయర్ పనులు పూర్తి కాలేదని అన్నారు.కొడిమ్యాల పోతారం చెరువు కట్ట ఎత్తును పెంచాలని కోరారు. గంగాధర మండలంలో డిగ్రీ కాళేజీ ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జిలు కల్వర్టర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వరమత్తుల కోసం నిధులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

# ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

**- మూడ నమ్మకాలను నివారించాలి**

**- పట్టణ గ్రామాలలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే**

**- పోలీసులకు సమాచారం ఇవ్వాలి - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలీస్ చట్టాలు,సైబర్ నేరాలు,సామాజిక అంశాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు.పోలీస్ చట్టాలు,సైబర్‌నేరాలు సామాజిక అంశాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే విధంగా పోలీస్ కళాబృందం మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కళాబృందం సభ్యులకు నూతనంగా రూపొందించిన డ్రెస్‌లను అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో టెక్నాలజీ పెరుగుదలతో పాటు సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతుందని ఈ యొక్క సైబర్ నేరాలు నివారణ గురించి ప్రజలకు అవగాహన పరచాలని అదే విధంగా పోలీస్ చట్టాలు,సిసి కెమెరాలు,యొక్క ప్రాముఖ్యత,మూఢ నమ్మకాలు నివారణ,డయల్ 100 యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించే విధంగా చూడాలని కళాబృంద సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, ఆర్‌ఐలు జానీమియా,రామకృష్ణ,పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధే కుటుంబ అభివృద్ధి

**మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి**

**మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**

**ప్రతి మహిళా నైపుణ్యాభివృద్ధి సాధించాలి**

**పట్టుదలతో లక్ష్యాన్ని అందుకోవాలి**

**టీ-లైఫ్ సంస్థ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధి చెందుతుందని మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి ముందుకు సాగాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు.ప్రతి మహిళా వారికి నచ్చిన రంగంలో నైపుణ్యం పొందినప్పుడే ఆర్థికంగా ఎదుగవచ్చని కలెక్టర్ అన్నారు.మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇప్పించేందుకు గాను జగిత్యాలలో టీ-లైఫ్ సంస్థ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపర్తి దీపికారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన సంస్థ కార్యాలయాన్ని జిల్లా జెడ్జి నిలీమా,జగిత్యాల డిఎస్పీ రఘుచందర్‌లతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ సెల్‌ఫోన్లో మనం ప్రపంచాన్ని మనచేతుల్లోనే ఉన్న దాన్ని మంచికి ఉపయోగించడం లేదన్నారు.సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ మన నడవడికలో మార్పు రాకపోవడం భాదకరమన్నారు.నాణ్యమైన వస్తువులకు మార్కెట్లో ధర ఎప్పుడు ఉంటుందని వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి మహిళలో స్కిల్స్ ఉంటాయని వాటిని డెవలప్ చేసుకోవాలని సూచించారు.గతంలో ఉమ్మడి కుటుంబాలుండేవని, ఇంటి పెద్ద సలహా, సూచనలతోనే ఇంటిల్లిపాది నడుచుకునేవారని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి లీడర్ షిప్ అభివృద్ధి చేసుకోవాలని కలెక్టర్ మహిళలకు సూచించారు.మహిళలను ఎంటర్ ట్రైనర్‌గా తయారు చేయాలనే లక్ష్యంతో టీ లైఫ్ సంస్థ ముందుకు నడుస్తుందని సంస్థ నిర్వహకులైన దీపికారెడ్డి,శిరీషారెడ్డిలను కలెక్టర్ అభినందించారు.జిల్లా జెడ్జి నిలీమా మాట్లాడుతూ సమాజంలోని చెడును మేము చూస్తే జిల్లా కలెక్టర్,ఇతర అధికారులు అభివృద్ధిని చూస్తారని పేర్కొన్నారు.మహిళల రక్షణకోసం చట్టాలు చేసిన సమాజంలో మహిళలకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న తనంలో భర్త చనిపోయిన భార్య పిల్లలను సన్మార్గంలో పెడుతూ ఉన్నత లక్ష్యాల కోసం పాటుపడుతుందని పేర్కొన్నారు.మహిళల్లో క్రైం రేట్ తగ్గించడానికి టి లైఫ్ సంస్థ ఉపయోగపడాలని జిల్లా జెడ్జి నీలిమా ఆకాంక్షించారు.టీ లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ దీపికారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ఎదుగుతూ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని నిలబడినప్పుడే దేశం బాగుపడుతుందన్నారు.ప్రతి మహిళా ఏదో ఒక పనిచేస్తూ ఉంటేనే కుటుంబ సమాజ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.టీలైఫ్ సంస్థ ఏర్పాటు,సంస్థ లక్ష్యాల గురించి ఆమె వివరించారు.డిఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ మహిళల భద్రత పట్ల పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు భరోసా కేంద్రాలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, మెప్మా అదికారి దుర్గప్ప శ్రీనివాస్ గౌడ్,డిఆర్‌డివో టిలైఫ్ జిల్లా ఆర్గనైజర్ పొన్నాల శిరీషారెడ్డి,బొడ్డు వనిత,లావణ్య, సమత, లావణ్య, మానస, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చిన్నారుల సంక్షణే పోలీస్ ప్రధాన ధ్యేయం

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** మహిళ భద్రతకు భరోసనిస్తూ భాధిత మహిళలను,పిల్లలను హక్కున చేర్చుకొని కొండంత ధైర్యానిస్తూ భరోసా సెంటర్ ద్వారా మహాల పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కరం చూసడమే లక్ష్యంగా సెంటర్ సెవలు అందించడం జరుగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. మహిళ భరోసా సెంటర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనిలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ భరోసా సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్‌లలో నమోదైన పోక్స్,అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు సిడబ్ల్యుసి ద్వారా భాదిత మహిళలకు షెల్టర్ కల్పించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ల్లో కేసు నమోదు మొదలుకొని చివరి వరకు వెన్నంటి బాధిత మహిళలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. చట్టాలన్ని పోక్స్ చట్టం మరియు పిల్లల చట్టాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని అన్నారు. మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో బరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళలు పిల్లలపై జరిగే నేరాలను హింసను తగ్గించడమే కేంద్రం లక్ష్యం అని అన్నారు. బాదిత మహిళలకు పిల్లలకు ఒకే చోట మెడికల్ న్యాయసలహా,వైద్యం కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ అన్ని సౌకార్యలు కల్పిస్తు రాష్ట్ర పోలీస్ భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ట్రైని ఎస్పి రాహుల్ రెడ్డి ,అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి ఉదయ్ రెడ్డి, సిఐ రఘుపతి, అర్ఐ యాదగిరి భరోసా సెంటర్ మల్లిశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల అల్పహారానికి రూ.8 లక్షల విరాళం

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ప్రభాతవార్త:** పదవ తరగతి పాఠశాల విద్యార్థుల అల్పహారానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్, జమ్మికుంట ఎస్ఆర్‌కే డైయిరి 8 లక్షల విరాళం అందించినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉతీర్ణతను సాధించే దిశగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించడంతో పాటు పాఠశాల అనంతరం అదనపు తరగతులను నిర్వహించడంతో పాటు సాయంత్రం పూట అల్పాహారాన్ని అందించడం జరుగుతుంది. ఈ దిశగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించే దిశగా కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 5 లక్షలు, ఎస్ఆర్‌కే డైయిరీ జమ్మికుంట రూ.3లక్షల విరాళం చెక్కును శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు నర్సింగరావు, ప్రభాకర్ రావు, ఆనంద రెడ్డి, రాజమౌళి, గిరిదర్, కేశవరెడ్డి, ఎస్ఆర్‌కె డైరీ జమ్మికుంట సభ్యులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే దేశంలో సామాజిక, ఆర్థిక మార్పునకు పునాది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన సర్వే దేశంలో సామాజిక, ఆర్థిక మార్పునకు పునాది అవుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన అసెంబ్లీలో తన గళం వినిపించారు. సమాజంలో వెనుకబడిన తరగతులను గుర్తించడానికి, వారి వెనుకబాటు తనాన్ని రూపు మాపడానికి కులం అనేది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. జనాభా దమాషాలో రిజర్వేషన్లు పెంచడానికి వెనుకబడిన తరగతులు సమకాలిన అంశాల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు కలిసి బిసిల అభ్యున్నతికై ఒక సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నారని, బిసి సమాజానికి ఇది గుర్తిండిపోయే రోజని అన్నారు. కుల గణన చేయడం వలన వెనుకబడిన, ఇప్పటి వరకు నిర్లక్ష్యానికి గురికాబడిన, అట్టడుగు వర్గాలను ఉద్ధరించడానికి తగిన విధి విధానాలను రూపొందించడానికి ఒక కార్యాచరణ రూపొందించడానికి ఇది ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చి హామీ మేరకు క్యాబినేట్‌లో సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.



## విధుల్లో చేరని చందుర్తి ఎంపిడిఓ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి ఇన్‌ఛార్జి ఎంపిడిఓగా శశికళను నియమిస్తూ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నాలుగు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేయగా, చందుర్తి ఎంపిడిఓగా శశికళ నేటికి బాధ్యతలు చేపట్టలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బదిలీలు జరగగా, అన్ని మండలాల్లో నూతన ఎంపిడిఓలు బాధ్యతలు చేపట్టగా, చందుర్తి ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టడానికి శశికళ వెనుకంజ వేస్తున్నారు. శశికళకు కోనరావుపేట పోస్టింగ్ ఇవ్వగా, ఇన్‌ఛార్జిగా చందుర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, కోనరావుపేట నుంచి చందుర్తి మండలానికి వెళ్లడానికి రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అందుకే విధుల్లో చేరడం లేదని మండల పరిషత్ సిబ్బంది తెలిపారు. ఐదు రోజుల నుంచి ఎంపిడిఓ సీటు ఖాళీగా ఉండటంతో ఉపాధి హామీకి సంబంధించిన బిల్లులు, ఇతరత్రా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా చందుర్తికి నూతన ఎంపిడిఓను కేటాయించాలని మండల ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## అభివృద్ధికి ఆటంకం స్వార్థ ప్రయోజనాల కోసం అవిశ్వాసం నాటకం

రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రెస్‌క్లబ్ భారతీయ జనతా పార్టీ పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ కల్లెడ సునీత ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి ఆటంకంగా మారిందని, ప్రజలపై పట్టింపు లేదన్నారు. స్వలాభం కోసం అవిశ్వాస తీర్మాణం నాటకం తెరమీదికి తెచ్చారని, అవిశ్వాసం తీర్మానం పెట్టిన టీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రస్తుతం కనిపించడం లేదన్నారు. మీడియాలో గోవా వార్త కథనాలు రాజకీయాలను మరింత దిగజారి్చ అభివృద్ధి చేయడం చేతకాక ఇలాంటి నాటకాలకు పురిగొల్పుతున్నారన్నారు. ఈ కార ్యక్రమంలో నాయకులు కుర్మ మల్లారెడ్డి, రవి, సుమన్, బాన్న, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మెన్ మహిళా అని అవిశ్వాస తీర్మానం పెట్టారా

రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలో అవిశ్వాస తీర్మాన ప్రక్రియ ప్రజల్లో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠత రేగిందని, అవిశా ్వస తీర్మానం పెట్టిన పది మంది కౌన్సిలర్‌లు ఒకే పార్టీకి చెందిన ఒకే కుటుంబంలో ఉండేవారని వాళ్లు, ఎం ఆశించి అవిశ్వాసం పెట్టారో ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మ్యాకల అనురాధ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైస్ చైర్మెన్ గల రమాదేవి గత మూడు సంవత్సరాలుగా వారికి నచ్చడం లేదని, వైస్ చైర్మెన్ మహిళా కాబట్టే మీకు నచ్చడం లేదని ప్రశ్నించారు. గత మూడు నెలలుగా పురపాలక సంఘంలో పారిశుద్ధ్య లేమి ఏర్పడిందని, చెత్త ఆటోలు నడవడం లేదని, సిబ్బంది కొరతతో ఫాగింగ్ చేయకపోవడంతో ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారన్నారు. ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి స్వలాభపేక్షతో జల్సాలు, స్వార్థ ప్రయోజనాలకు చేకూర్చుకోవడం కోసం ఇలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు.

## ఆటో యూనియన్ కార్మికుల ధర్నా-రాస్తారోకో

రోడ్డుపైననే కార్మికుల భోజనాలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణంతో ఉపాధి లేకుండా పోయిందని నిరసిస్తూ మండల ఆటో యూనియన్ కార్మికులు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిపై బైఠాయించారు. రెక్కాడితే కాని డొక్కాడని ఆటో కార్మికుల పరిస్థితి మహిళలకు ఉచిత ప్రయాణంతో రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో కార్మికులకు నెలకు రూ. 15వేలు ఆర్థికసహాయం అందించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేసిన మొదలు నుండి ఆటోలు నడువలేని పరిస్థితి ఉందని, ప్రభుత్వం ఆటో కార్మిలను ఆదుకోవాలని కోరారు. రోడ్డుపై వంటవార్పు నిర్వహించి రోడ్డుపైననే భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఇబాదుల్లాఖాన్, మహేష్, జనార్ధన్, శ్రీనివాస్, బాబురావు, దయాకర్, రాజయ్యలతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు : తహశీల్దార్ కిషన్

అక్రమ నిర్మాణాల కూల్చివేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేయవద్దని తహశీల్దార్ కిషన్ అన్నారు. పట్టణంలోని జంబిగద్దె ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో పట్టణానికి చెందిన కొందరు అక్రమంగా చొరబడి ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. అట్టి నిర్మాణాలను శుక్రవారం తెల్లవారుజామున రెవెన్యూ, పోలీసుల సమన్వయంతో కూలి ్చవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని జంబిగద్దె ప్రాంతంలో సుమారు 30ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్నారు. అట్టి నిర్మాణాలను తొలగించామని, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణాల కోసం అట్టి భూమిని కేటాయిస్తే వాటిని ఇండ్లు, స్థలాలు లేని నిరుపేదలకు కేటాయించడం జరుగుతుందని, అక్రమంగా ఆక్రమించడం సరికాదన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఇండ్ల కేటాయింపుల కోసం ప్రభుత్వానికి వినతి చేసుకోవాలని, వారికి స్థలాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, రెవెన్యూ అధికారులున్నారు.

## క్రీడాకారులకు అభినందన

కథలాపూర్, ప్రభాతవార్త

భువనగిరి జిల్లాలో ఖోఖో అ సోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళల ఖోఖో పోటీల్లో కరీంనగర్ జిల్లా టీంకు మండలంలోని అంబారిపేట్ పాఠశాలకు చెందిన విద్యారద్థులు యెంజాల కీర్తన, చింత శరణ్యలు ప్రాతినిధ్యం వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్‌రావు, పీఈటీ వాసాల రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థులు మొబైల్ వాడకం తగ్గించేలా తల్లిదండ్రులు చూడాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని రేకొండ, నవాబుపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రోజున స్నేహిత అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా సెల్ఫ్ ప్రొటెక్షన్ అండ్ చైల్డ్ హెల్ప్‌లైన్ అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి రాజేష్ హాజరై విద్యార్థులను ఉద్దేశ్యించి మాట్లాడుతూ సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ గురించిన సందర్భాలలో విద్యార్థులు ఎలా జాగ్రత్తగా ఉండాలో తెలిపారు. పిల్లలను ఇంటి వద్ద మొబైల్ వాడకాన్ని తగ్గించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని, మైనర్ పిల్లలు డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురైతే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయాల్సి వస్తుందని, పిల్లలను లైంగిక వేధింపులకు గురి చేసినట్లు రుజువైతే అట్టి వారిపై శిక్ష తప్పదని, ప్రస్తుత కాలంలో యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలవుతూ జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారని, సైబర్ క్రైమ్‌కు గురైనప్పుడు 1930కు డయల్ చేసి సమస్యను చెప్పుకోవచ్చన్నారు. ఇక 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఏవైనా సమస్యలు ఎదురైతే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు ఫోన్ ద్వారా సమాచారం అందించవచ్చన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్‌లో గొప్ప స్థాయిలోకి రావాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, డా: లక్ష్మిప్రసన్న, పంచాయితీ కార్యదర్శులు రాంకీ, శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుడు రమేష్ గుండె పోటుతో మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముత్యం సునీత భర్త ముత్యం రమేష్ శుక్రవారం ఉదయం తన నివాసంలో గుండె పోటు రాగా, అక్కడికక్కడే మృతి చెందాడు. హుటాహుటిన కుటుంబ సభ్యులు రమేష్‌ను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ముత్యం సునీత రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ ఎంపీటిసిగా పని చేశారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ కావడంతో మాజీ ఎంపీ వివేక్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరి 15వ వార్డు నుంచి సునీత కౌన్సెలర్‌గా గెలుపొంది, ఎమ్మెల్యే ఆశీస్సులతో సునీత మున్సిపల్ చైర్ పర్సన్‌గా పదవీ పొందారు. ముత్యం రమేష్ అంత్యక్రియలో టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర పనులను పరిశీలించిన చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు,లాలపల్లి శివారులోని పెళ్లిపోరుగుట్ట వద్ద ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర పనులను శుక్రవారం జాతర కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడానికి ఆటో ద్వారా ప్రచారం మంచినీటి సౌకర్యం పందిర్లు రోడ్డు సౌకర్యం విద్యుత్తు ట్రాక్టర్ల ద్వారా చదును చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వనదేవతలైన సమ్మక్క సారలమ్మకు మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

## పరిహారం చెల్లించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని జంబిగద్దె ప్రాంతంలో గత 6నెలలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలపై శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు, రెవెన్యూ అధికారులు దాడులు చేసి గుడిసెలను కూల్చివేయడం దారుణమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమె ్మల్సీ చేరుపల్లి సీతారాములు అన్నారు. సీపీఎం రాష్ట్ర బృందం పట్టణంలో కూల్చివేసిన గుడిసెల ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ సర్వే నెంబర్ 923గల 53ఎకరాల భూమిలో 4వందల గుడిసెలు దాదాపు లక్ష ఖర్చు చేసి 80పక్క ఇళ్లు నిర్మించుకొని 6నెలలుగా పేదలు, కార్మికులు నివాసం ఉంటూ పట్టాలివ్వాలని పోరాడుతున్నారన్నారు. శుక్రవారం తెల్లవారుజామున వందల మంది పోలీసులు వచ్చి జేసీబీల సహాయంతో గుడిసెలను కూలి ్చ, విలువైన వస్తువలు, గ్యాసు సిలేండర్లు, కుట్టమిషన్లు, వాహనాలు, వంట సామాగ్రి తీసుకెళ్లి పేద ప్రజలందరినీ భయబ్రాంతులకు గురి చేసి, దాడులు చేసి ముఖ్యనాయకులను అరెస్ట్ చేయడం సబబు కాదన్నారు. కూల్చిన ఇండ్ల స్థలాలోనే పేదలకు ఇంటి నిర్మాణం చేసి పట్టాలివ్వాలని, నాయకులు మల్లు లక్ష్మి, ఆశయ్య, వాసుదేవరెడ్డి, పుప్పాల శ్రీకాంత్, చౌదరి, రమేష్, సలీం, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుస్సేని

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని శుక్రవారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వక్ఫ్‌బోర్డు సభ్యులంతా ఏకగ్రీవ తీర్మాణంతో వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుస్సేనిని ఎన్నుకున్నారు. ఈ నెల 21న నాంపల్లిలోని బోర్డు కార్యాలయంలో ప్రమాణస్వీకారం జరుగనుంది. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ అనుబంధ సంస్థలలో చురుకుగా పాల్గొని ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులుగా పనిచేసి తదానంతరం కాంగ్రెస్ పార్టీలో చురుకుగా వివిధ హోదాలలో పనిచేశారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా ఎన్నికకావడంతో మండల కేంద్రానికి చెందిన పలువురు మైనార్టీ, కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి పనులు ఓర్వలేక అవినీతి ఆరోపణలు చేస్తే సహించేది లేదు




**ఎండపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటుచేసిన మాజీ సర్పంచ్ మారం జలేంధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వివిధ పనులు నిమిత్తం ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు ఖర్చు చేసిన విధానాన్ని ఓర్వలేక నామీద అవినీతి ఆరోపణ చేస్తే సహించేది లేదు.మీరు నామీద ఆరోపణలు చేయాలనుకుంటే గ్రామపంచాయతీ ఆవరణలో బహిరంగ చర్చకు సిద్ధం.ఈ కార్యక్రమంలో ఎండపల్లి తాజా మాజీ సర్పంచ్,మైలారపు సతీష్,వెల్గటూర్ మాజీ ఎఎంసి చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి,మారం జగన్మోహన్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి మారం నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎండపల్లి జెడ్పిహెచ్ఎస్



పాఠశాలలో ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ

**ఎండపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి ఆధ్వర్యంలో లయన్ రావికంటి తిరుపతి రాంరాజ్ దుకాణం కరీంనగర్ వారిసహా యంతో ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,కొత్తపేటలోని పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు శుక్రవారం పరీక్ష ప్యాడ్లు,కంపాక్స్ బాక్స్‌లు,చేతి రుమాల్‌లు మొత్తం 400 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్‌రాజారాంపల్లి అధ్యక్షుడు కె.సత్యనారాయణరావు,కోశాధికారి లయన్ టివి రమణారెడ్డి,ఉపాధ్యాక్షుడు లయన్.కె రాంబాబు,ప్రజాసంబంధాల అధికారి బి.మురళి,లయన్ బి.నందిరెడ్డి,క్లబ్ వ్యవస్థాఫక అధ్యక్షుడు లయన్ కుంట మల్లారెడ్డి,ఎండపల్లి కొత్తపేట ప్రధానోపాధ్యాయులు ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చోరవతో బోరు బావి పనులు ప్రారంభం



పెగడపల్లి – ప్రభాతవార్త : పెగడపల్లి గ్రామ శివారులో సమ్మక్క సారక్క గద్దెల వద్ద ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చోరవతో శుక్రవారం బోరు బారి తవ్వక పనులు ప్రారంభించారు. గ్రామ నాయకులు, ప్రజలు బోరు కావాలని విప్ దృష్టికి తీసుకెళ్లటంతో త్వరగా స్పదించి బోరును వేసినందుకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్, కొండ రామగౌడ్, చెట్ల కిషన్, కట్ల సత్తయ్య,, మెతుకు విష్ణు, నేరేళ్ల రాజేశం, జాతర నిర్వహకులు భూమాడి గంగరెడ్డి, బైర పోచమల్లు తదితరులు ఉన్నారు.

## సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల బంద్ విజయవంతం



**పెగడపల్లి – ప్రభాతవార్త :**
పెగడపల్లి మండల కేంద్రంలో దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక కేంద్ర బిజెపి పాలకులు ఆమలు చేస్తున్న రైతు కార్మిక వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తున్న సందర్భంగా బంద్ పిలుపు విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్, మండల కన్వీనర్ రాచర్ల సురేష్, నాయకులు ఉప్పులంచ రాము, విలాసాగరపు రమేష్, వడ్లూరి రాజయ్య, మ్యాక చంద్రయ్య, బోగ అంజయ్య, మల్లారపు అంజయ్య, చంద్రయ్య, బొమ్మన శంకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ఇసుక టాక్టర్లు పట్టివేత

**పెగడపల్లి – ప్రభాతవార్త :**
ఆక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్లు పట్టుకొని కేసూ నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఆక్రమ ఇసుక రవాణ, పిడిఎస్ బియ్యం రవాణా ఎటువంటి చట్ట వ్యతిరేఖ చర్యలు చేపట్టిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## కార్మికుల సమ్మె భారత్ బంధ్

**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ కార్మికులు అంగన్వాడి టీచర్లు బస్టాండ్ కుడలి ప్రాంతం నుండి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం తహసీల్దార్ బసిరుద్దీన్ కు వినతి పత్రం అందించారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ గ్రేట్,యూనియన్ ఐఎన్‌టియు,ఐటియు ,సిఐటియు,ఐఎఫ్టియు,కార్మిక సంఘాలు వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు సంయుక్త కిసాన్ వచ్చే రైతు వ్యవసాయ కార్మిక సంఘా ఐక్యవేదికలు శుక్రవారం రోజు బంద్‌కు పిలుపునిచ్చాయి. వారి డిమాండ్ మేరకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని,పెన్షన్ విధానాన్ని 10000 వేల రూపాయలకు అందరికీ చెల్లించాలని,నాలుగు లేబర్ కోడు,విద్యుత్తు సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థ వాటా అమ్మడం ప్రైవేటు పరం చేయడం ఆపాలని,కాంట్రాక్టు విధానం రద్దుచేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని,ధరల పెరుగుదలను అరికట్టాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని,అట్టడుగు వర్గాలపై అణచివేతను అరికట్టాలని,ప్రజా ఉద్యమకారులపై నిర్మిత భారాన్ని ఆపాలని,బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలను అందించాలని,కారోబార్ బిల్ కలెక్టర్లుగా సహాయ కార్యదర్శిలుగా నియమించాలని,వారిని పేర్మినెంట్ చేయాలని,జీవో నెంబర్ 51 ను సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,పాత కేటగిరి యధావిధిగా కోనసాగాలని,ఎనిమిది గంటల పని దినాలను వారాంతపు పండుగ జాతీయ ఆర్థిక సెలవులను ఇవ్వాలని,విధి నిర్వహణలో ప్రమాదం జరిగిన మరణించిన సిబ్బందిఒకి నష్టపరిహారం 10 లక్షలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆసనపెల్లి బానయ్య,వైద్య సంపత్,మ్యాథరి లచ్చయ్య,మల్లారపు నాగయ్య,అట్లా ఆంజనేయులు,వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ కార్మికులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల డిఎస్పీ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త**
జగిత్యాల జిల్లాకు బదిలీపై వచ్చిన డిఎస్పీ రఘుచందర్ శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి,శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దు చేయాలి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారత్ బంద్‌ను నిర్వహించినట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త బంధులో భాగంగా ఎలిగేడులో ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు నష్టం చేసే విధానాలు అమలు చేస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను తెచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి అదాని అంబానీలకు కట్టబెడుతుందని విమర్శించారు. పెట్రోల్,డీజిల్ గ్యాస్ ధరలు నిత్యవసర సరుకులు ధరలు పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులను గురి చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ ఆపరేటర్ అధ్యక్షుడు మాతంగి రాయలింగు గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ఉపాధ్యక్షుడు ఇడుగురాళ్ల లక్ష్మణ్,మండల అధ్యక్షుడు సీట్ల శ్రీనివాస్,మండల కార్యదర్శి దేవేందర్,చంద్రయ్య,శ్రీనివాస్,గోల లక్ష్మణ్,ఆర్.లక్ష్మణ్ ,సత్యనారాయణ,మల్లయ్య, రామదాసులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాల్వశ్రీరాంపూర్ ఎస్సైగా ఓంకార్ యాదవ్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : శాంతి భద్రతల పరిరక్షణ తమ కర్తవ్యం అని కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్‌యాదవ్ అన్నారు. ఇటీవల బదిలీల్లో కాల్వశ్రీరాంపూర్ వచ్చిన ఎస్ఐ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసమే పోలీసులు పనిచేస్తారని ఫ్రెండ్లీ పోలీస్‌తో పాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్న నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని ఎలాంటి పైరవులకు తావులేదన్నారు.

## ధూళికట్టలో కళాబృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు




**ఎలిగేడు,ప్రభాతవార్త :**
శుక్రవారం రోజు ఎలిగేడు మండలం లోకపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచే పరిసరాల పరిశుభ్రత డ్రగ్స్ ,గంజాయి,మాదకద్రవ్యాలు,ఆడపిల్లలని పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం,బేటి బచావో బేటి పడాచో అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ పథకాలపైన అవగాహణ కల్పించడం జరిగింది. యువత పెడుతోవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లతో అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నారు. తల్లిదండ్రులకు తీరని దు:ఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది.అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలువుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు జనగామ ఈదునూరి పద్మ,కోంద్ర వెంకన్నగౌడ్,ఇల్లందుల మల్లేష్‌గౌడ్,దీకొండ శ్రావణ్,జిన్న రమ,సలేంద్ర రాజన్న,కన్నూరి రేణుక,కట్కూరి శ్రీవల్లి,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నిర్లక్ష్యం

- వాటర్ ప్లాంట్ విద్యుత్ బిల్లు బకాయి ఆరున్నర లక్షలు

**చందుర్తి, ప్రభాతవార్త:** గృహ వినియోగదారులు రెండు, మూడు నెలలు విద్యుత్ బకాయిలు ఉండగా వెంటనే సెస్ సిబ్బంది విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తున్నారు. లక్షల్లో విద్యుత్ బకాయిలు ఉన్న సెస్ సిబ్బంది పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావునిస్తు ంది. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కరెంట్ బిల్లు అక్షరాల ఆరున్నర లక్షల పైనే బకాయి ఉంది. వివరాల్లోకి వెళ్తే మల్యాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సేవ్స్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో గత 15 సంవత్సరాల క్రితం మండలంలోని పలు గ్రామాలకు వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మల్యాల గ్రామంలో ఒక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి దాదాపు మూడు సంవత్సరాల వరకు సేవ్స్ సంస్థ ద్వారా నిర్వహించారు. అనంతరం ఇట్టి ప్లాంట్‌ను గ్రామ పంచాయతీకి అప్పగించగా, అప్పటి నుంచి గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో టెండర్ల రూపంలో దాని నిర్వాహణ సాగుతోంది. అయితే 2018వ సంవత్సరం వరకు దీనికి సంబంధించిన విద్యుత్ బకాయిలు పెద్దగా లేవని గ్రామస్తులు తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన ఒక రాజకీయ నాయకుడు తన పలుబడితో టెండర్ దక్కించుకున్నాడని, అప్పటి నుంచి కరెంట్ బిల్లు చెల్లించకపోవడంతో లక్షల్లో బకాయిలు పేరుకుపోయాయి. ఓ వ్యక్తి గ్రామ పంచాయతీకి సంవత్సరానికి 90వేలు చెల్లించడంతోపాటు విద్యుత్ బిల్లును కూడా చెల్లిస్తామని ఒప్పందం



Co-operative Electric Supply Society-SIRCILLA

Consumer History

Page 1 of 1

From Date: JAN-2015 To Date: DEC-2015

Service Number: [illegible] AreaName: MALYALA

Consumer Name: G.P.SURPANCH Ero Name: CHANDURTHY

Category: 2

| Month | Opening Reading | Closing Reading | No. of Units | Present Status | Opening Balance | Closing Balance | Bill Amount | Collection Amount | Last Receipt No. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| JAN-15 | 27,050 | 27,500 | 450 | 01 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| FEB-15 | 27,500 | 28,040 | 540 | 01 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| MAR-15 | 28,040 | 28,543 | 503 | 01 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| APR-15 | 28,543 | 29,232 | 689 | 01 | [illegible] | [illegible] | 6327.00 | 6327.00 | [illegible] |
| MAY-15 | 29,232 | 29,788 | 556 | 01 | [illegible] | [illegible] | 5029.00 | 5029.00 | [illegible] |
| JUN-15 | 29,788 | 30,506 | 718 | 01 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| JUL-15 | 30,506 | 31,236 | 730 | 01 | [illegible] | [illegible] | 6727.00 | 6727.00 | [illegible] |
| AUG-15 | 31,236 | 31,336 | 100 | 01 | [illegible] | [illegible] | 913.00 | 913.00 | [illegible] |
| SEP-15 | 31,336 | 31,336 | 110 | 12 | [illegible] | [illegible] | 1005.00 | 1005.00 | [illegible] |
| OCT-15 | 31,336 | 31,336 | 110 | 12 | [illegible] | [illegible] | 1005.00 | 1005.00 | [illegible] |
| NOV-15 | 31,336 | 31,336 | 110 | 12 | [illegible] | [illegible] | 1005.00 | 1005.00 | [illegible] |
| DEC-15 | 31,336 | 31,336 | 110 | 01 | [illegible] | [illegible] | 1005.00 | 1005.00 | [illegible] |

కుదుర్చుకొని రెండు చెల్లించకపోవడంతో ఇటు గ్రామపంచాయతీకి, అటు సెస్‌కు నష్టం వాటిల్లింది. గత మూడు సంవత్సరాల నుంచి గ్రామ సర్పంచ్ ఈ వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామస్తులకు ఉచిత నీరు అందజేస్తున్నారు. అయితే ఈ క్రమంలో దీనికి సంబంధించిన విద్యుత్ బకాయిలను మాత్రం చెల్లించడం లేదని గ్రామస్తులు తెలిపారు. దీంతో ఇప్పుడు ప్రస్తుతం ఈ వాటర్ ప్లాంట్ బిల్లు రూపాయలు 6,54,656 రావడంతో కంగు తిన్నారు. ప్రస్తుతం గత పాలక వర్గం సమయం పూర్తి అవడంతో ఇప్పుడు ఈ విద్యుత్ బిల్లు ఎవరు చెల్లిస్తారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి వాటర్ ప్లాంట్ విద్యుత్ బకాయిపై పర్తి విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకొని విద్యుత్ బకాయి లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఏఐసిసి ఇన్‌ఛార్జి దీపా దాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలిసిన వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు



**చందుర్తి, ప్రభాతవార్త:** తెలంగాణ ఏఐసిసి ఇన్‌ఛార్జి దీపా దాస్ మున్షిని వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు న్యాత నవీన్ గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాజరాజేశ్వర స్వామి ప్రసాదాన్ని ఈ సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులుగా బాధ్యతలు నిర్వహించి, ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. దీపా దాస్ మున్షి సారథ్యంలో తెలంగాణ కాంగ్రెస్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల నూతన అధికారులకు సన్మానం



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలానికి నతూనంగా వచ్చిన తహశీల్దార్ సురేష్, ఎంపిడిఓ భాస్కర్ శర్మలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి శుక్రవారం వారి కార్యాలయం వద్ద పార్టీ నాయకులతో కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, మండల బిసి సెల్ అధ్యక్షులు శీల ప్రశాంత్, మండల యూత్ అధ్యక్షులు రంజన్ నరేష్, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గాంత రాజు, చీకోడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె భాను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, అన్నం శ్రీధర్ రెడ్డి, కొండల్ రెడ్డి, పోతారం వంశీ, సురేష్ తదితరులున్నారు.

# ఎంపీ నియోజక వర్గానికి ఎన్ని నిధులు తెచ్చారు

- శ్వేత పత్రం విడుదల చేయాలి
- సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు మాట్ల మధు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** కరీంనగర్ ఎంపీ నియోజక వర్గానికి ఐదు సంవత్సరాల కాలంలో ఎన్ని నిధులను తీసుకు వచ్చారనే దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ని సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు మాట్ల మధు ప్రశ్నించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. నిన్నటి రోజు ప్రజాహిత యాత్రలో పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ మాజీ సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే కెటిఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఎంపీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు సిరిసిల్ల నియోజక వర్గానికి ఎన్ని నిధులు మంజూరు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. లేదంటే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్న గ్రామ పంచాయతీలకు విడుదల చేయాల్సిన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారమే నిధులు మంజూరు చేశారే తప్పా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఏమీ కేటాయించలేదని గుర్తు చేశారు. ఇక నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, ప్రజాప్రతినిధులపై బిజెపి నాయకులు అవాక్కులు, చెవాక్కులు చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు చంటి, చిరంజీవి, సిద్ధన్న, శ్రీనివాస్, అమరేందర్ రావు తదితరులున్నారు.

## సాగునీటి సమస్యలను పరిష్కరించాలని వినతి



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** సాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముస్తాబాద్ తహశీల్దార్ సురేష్‌కు మండలంలోని మొర్రాయిపల్లి రైతులు వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి సమర్పించిన వారిలో రైతులు సిహెచ్.యాదగిరి, బి.పద్మరెడ్డి, ఎస్.దేవయ్య, మల్లేష్, ఎం.శ్రీనివాస్, పి.ఎల్లం, బి.బాలయ్య, ఎస్.వెంకటి, ఎస్.అంజయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

# బోర్ మోటార్ ప్రారంభం

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక పక్కన ప్రెస్‌క్లబ్ నూతన భవన నిర్మాణం వద్ద జెడ్పి నిధులు రెండు లక్షల రూపాయలతో వేసిన బోరు మోటార్‌ను కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అడగగానే వెంటనే స్పందించి బోరుమోటార్‌ను అందజేసిన జడ్పిటిసికి, బోర్‌ను ప్రారంభించిన కేకే మహేందర్ రెడ్డికి ప్రెస్‌క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రంగు శ్యాం, సహాయ కార్యదర్శి దుబ్బాక రాజు, గౌరవ సలహాదారులు పిల్లి శ్రీనివాస్, వెంగల శ్రీనివాస్, క్లబ్ సభ్యులు శ్రీకాంత్, బాలు, శేఖర్, మధు, ప్రశాంత్, శ్రీనాథ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, జిల్లా నాయకులు వైద్య శివ ప్రసాద్, లింగాల భూపతి, చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము, మునిగల



రాజు, భరత్, పరుశ రాములు, మిరాల శ్రీనివాస్ యాదవ్, గుగ్గిళ్ల శ్రీకాంత్, చెన్నమనేని ప్రశాంత్, సుద్దాల కరుణాకర్, బండి పరశురాములు, మల్లేశం, సామల గణేష్, సామల రమేష్, రంగు శ్రీనివాస్, వార్డు మెంబర్ సుద్దాల అరుణ శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల నిరసనలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గోదావరిఖని లేబర్ కోర్టు వద్ద హైవేలో చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికైనా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కళ్లు తెరిచి చూడాలని, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, ఎం.దుర్గయ్య, ఎడ్ల రవి కుమార్, ఐ.సాంబయ్య, ఈ.చంద్రయ్య, లద్దూ, పయ్యావుల శ్రీకాంత్, సొన్నాయిల శివ కుమార్, రూపేష్, మర్రి శ్రావణ్, కాసిపేట ధర్మేందర్, బైరి రాకేష్ తదితరులున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు మొండెద్దుల మల్లేష్ మాట్లాడారు. వెంటనే క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పడాల వీరేశం, బేతి రవి, చాట్ల దిలీప్, పంజాల శ్రీనివాస్, పడాల పరుశ రాం, మామిడి రాజయ్య, గాదం భాస్కర్, కట్కూరి జనార్ధన్, అక్కపల్లి శ్రీనివాస్, నస్పూరి సది తదితరులున్నారు.




## దొంగల బీభత్సవం

- మళ్లీ మూడు ఇండ్లలో చోరీ

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలంలో దొంగలు విజృంభిస్తున్నారు. వారం రోజులు గడవక ముందే మళ్లీ దొంగతనాలకు పాల్పడ్డారు దొంగలు. తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామ శివారులోని లక్ష్మీపూర్ కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున తాళాలు వేసిన ఇళ్లలో దొంగలు మూడు ఇండ్లలో చోరీలకు పాల్పడ్డారు. పసుల నర్సయ్య ఇంటిలో అర తులం బంగారం, 20తులాల వెండి ఆభరణాలు, రూ.9వేల నగదు, అట్టెల నర్సయ్య ఇంటిలో రూ.3వేల నగదు, పసుల మల్లేశం ఇంటిలో దొంగలు చొరబడి వస్తువులను చిందర వందరగా పడేసి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. దొంగలు దొంగతనాలు చేసేటప్పుడు పక్క ఇంటి వారి ఇంటిలో నుంచి ఎవరూ బయటకు రాకుండా గడియలు పెట్టి మరీ దొంగతనానికి పాల్పడుతున్నారు. వరుస దొంగతనాలతో గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రిళ్లు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లాలంటే భయపడుతున్నారు.



## విధుల్లో చేరని చందుర్తి ఎంపిడిఓ



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి ఇన్‌ఛార్జి ఎంపిడిఓగా శశికళను నియమిస్తూ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నాలుగు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేయగా, చందుర్తి ఎంపిడిఓగా శశికళ నేటికి బాధ్యతలు చేపట్టలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బదిలీలు జరగగా, అన్ని మండలాల్లో నూతన ఎంపిడిఓలు బాధ్యతలు చేపట్టగా, చందుర్తి ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టడానికి శశికళ వెనుకంజ వేస్తున్నారు. శశికళకు కోనరావుపేట పోస్టింగ్ ఇవ్వగా, ఇన్‌ఛార్జిగా చందుర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, కోనరావుపేట నుంచి చందుర్తి మండలానికి వెళ్లడానికి రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అందుకే విధుల్లో చేరడం లేదని మండల పరిషత్ సిబ్బంది తెలిపారు. ఐదు రోజుల నుంచి ఎంపిడిఓ సీటు ఖాళీగా ఉండటంతో ఉపాధి హామీకి సంబంధించిన బిల్లులు, ఇతరత్రా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా చందుర్తికి నూతన ఎంపిడిఓను కేటాయించాలని మండల ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను సవరించాలి

**వేములవాడ, ప్రభాతవార్త:** కేంద్రం రైతు కార్మిక చట్టాలను సవరించాలని వేములవాడ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గుర్రం అశోక్ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తూ పని భద్రత కల్పించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు భారీ సంఖ్యలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, ఎఐటియుసి నాయకులు రాములు, సిఐటియు నాయకులు, కార్మిక సంఘం నాయకులు, అన్ని సంఘాల కార్మికులు పాల్గొన్నారు.




## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలం కొండాపూర్ చెందిన తాటిపల్లి భాను గురువారం మండలంలోని నామాపూర్ గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో మార్గం మధ్యన రాంరెడ్డిపల్లె గ్రామం వద్ద రోడ్డుపై ఉన్న రాయిని తప్పించబోయి అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ రోడ్డు ప్రమాదంలో భాను తలకు తీవ్రమైన గాయం తగిలింది. ఆయన ప్రస్తుతం కరీంనగర్‌లోని మైయుక ప్రైవేట్ న్యూరో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. భానును పరీక్షించిన వైద్యులు తలకు బలమైన గాయం కావడంతో బ్రెయిన్‌లో బ్లడ్ అధికంగా క్లాట్ అయిందని నిర్ధారించి, వెంటనే ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. అయితే ఈ ఆపరేషన్‌కు సుమారు 5లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలపడంతో రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న ఆ నిరుపేద కుటుంబం ఆపరేషన్ చేయించేందుకు డబ్బులు లేక ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. అతనికి 3 సంవత్సరాల పాప కూడా ఉంది. దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కుటుంబ సభ్యులు ముక్తకంఠంతో కోరుతున్నారు. సహాయం చేయదలచిన వారు నేరుగా గానీ, ఫోన్ పే నెంబర్ 9502791765కు సహాయం చేయాలని కోరారు.





## భయాందోళనలో సుల్తానాబాద్ గ్రామ ప్రజలు

**- పాతవాడలో 9 మంది గుండె పోటుతో మృతి**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పాత జెండా వీధిలో ఇటీవల ఒకరి తర్వాత ఒకరు 9 మంది మృతి చెందారు. వీరంతా కూడా గుండె పోటుతో మృతి చెందడంతో సుల్తానాబాద్ గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మొదట సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రౌతు రవీందర్ గుండె పోటుతో మృతి చెందగా, పెద్ద కర్మ కాక ముందే, ముస్లిం యువకుడు రాహిల్ ఆర్థిక ఇబ్బందులతో, రామకృష్ణ శర్మ, పల్లా అహల్య, నాలుమాసు భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, కొమురెల్లి నారాయణ, మేర చందు, ముత్యం రమేష్, వీళ్లంతా గుండెపోటుతో అకాల మరణం చెందారు. స్వప్న కాలనీకి చెందిన మాటేటి గట్టయ్య సైతం గుండె పోటుతో మృతి చెందారు. వీరంతా ఒకరు చనిపోయిన తరువాత పెద్ద కర్మ కాక ముందే మళ్లీ ఒకరు చనిపోవడం సుల్తానాబాద్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇంకొందరు కూడా పట్టణంలో మృతి చెందగా, గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతూ సుల్తానాబాద్‌కు అరిష్టం పట్టుకుందని ఊరు కట్టడి, పోచమ్మ, ఏదో ఒకటి చేయాలని ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు.

## సింగరేణికి కొత్త గనులు కేటాయించి సంస్థను కాపాడండి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణికి కొత్త గనులు కేటాయించి సంస్థను కాపాడాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక సమావేశానికి హాజరైన కోల్ సెక్రటరీ అమృత లాల్ మీనాను ఆయన కలిసి వినతి పత్రాన్ని అందజేయడంతోపాటు కంపెనీ భవిష్యత్‌పై కొన్ని విజ్ఞప్తులు చేశారు. సింగరేణి సంస్థకు కొత్త గనులను కేటాయించి సంస్థను కాపాడాలని, తద్వారా దాదాపు 40వేల మంది కార్మిక కుటుంబాలను రక్షించిన వారవు తారని, రాష్ట్ర దేశ అవసరాలకు కూడా తగినంత బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం ఏర్పడుతుందని ఆయనకు జనక్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. దీనిపై కోల్ సెక్రటరీ మాట్లాడుతూ సింగరేణి సంస్థను తప్పక రక్షిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని, ఆందోళన చెందాల్సిన అవసరం ఏమాత్రం లేదని హామీ ఇచ్చారు.

## బిఆర్ఎస్ నాయకుడు రమేష్ గుండె పోటుతో మృతి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

సుల్తానాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముత్యం సునీత భర్త ముత్యం రమేష్ శుక్రవారం ఉదయం తన నివాసంలో గుండె పోటు రాగా, అక్కడికక్కడే మృతి చెందాడు. హుటాహుటిన కుటుంబ సభ్యులు రమేష్‌ను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ముత్యం సునీత రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ ఎంపీటిసిగా పని చేశారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ కావడంతో మాజీ ఎంపీ వివేక్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరి 15వ వార్డు నుంచి సునీత కౌన్సెలర్‌గా గెలుపొంది, ఎమ్మెల్యే ఆశీస్సులతో సునీత మున్సిపల్ చైర్ పర్సన్‌గా పదవీ పొందారు. ముత్యం రమేష్ అంత్యక్రియలో టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యవృత్తిని గౌరవిస్తూ ప్రజలకు వైద్యసేవలు అందించాలి

### -తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీంద్రనాయక్

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*

వైద్యవృత్తిలోని అధికారులు, సిబ్బంది వైద్య వృత్తిని గౌరవంగా భావించి ప్రజలకు అందుబాటులో ఉంటూసేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీంద్రనాయక్ వైద్యులను కోరారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గా నియమితులై వరంగల్ నగరానికి వచ్చిన సందర్భంగా డా.బి.రవీంద్రనాయక్‌కు ఘనస్వాగతం పలికారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ రవీంద్రనాయక్‌కు పుష్పగుచ్ఛంతో ఆహ్వానించి సమావేశం ప్రారంభించారు. అనంతరం వరంగల్‌లోని ఐఎంఏ హాల్లో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీంద్రనాయక్ వరంగల్, హన్మకొండ జిల్లాల డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్రనాయక్ మాట్లాడుతూ ప్రజలు సాధారణంగా ప్రజా ఆరోగ్యసేవలు పొందడానికి సిద్ధంగా ఉన్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని మన ఉద్యోగ ధర్మంను నిర్వహించడం వలన వారికి ఆరోగ్యపరంగా ఆర్థికపరంగా ఉప యుక్తంగా ఉంటుందని వివ రించారు. ప్రజలకు వ్యాధులు రాకుండా ముందుగానే పలు సూచనలు అందించి తగు చర్యలపై సిద్ధం చేయాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్దేశించి ఆరోగ్య సూచికలకు అనుగుణంగా మన సేవల గణాంకాలను పూర్తిచేయాలని కోరారు. సలహాలు చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకట రమణ మాట్లాడారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వోలు డా.సుదీ ర్‌సింగ్, డా.మదన్మోహన్, డిప్యూటీ డిఎంహెచ్‌వోలు డా.గోపా లరావు, డా.ప్రకాష్, డా.యాకూబ్‌పాషా, ప్రోగ్రాం అధికారులు, డా.పద్మశ్రీ డా.హిమబిందు, డా.వాణిశ్రీ, డా.ఉమాశ్రీ, డా.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీంద్రనాయక్‌ను వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన డీఎండీహెచ్‌వోలు, వైద్యులు, సిబ్బంది గజమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -కిటక సంబందిత వ్యాదులను అరికట్టాలి

### -జిల్లా వైద్యాధికారి అంబరీష



*మహబూబాబాద్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*

జిల్లాలోని ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి అంబరీష అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐఎంఏ హాలులో కిటక జనిత వ్యాదులపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో కిటక జనిత వ్యాదులైన మలేరియా, ఫైలే రియా, డెంగ్యూ, మెదడువాపు వ్యాది, చికెన్ గునియా వ్యాదులను అరి కట్టడానికి ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని అన్నారు. చలితో జ్వరం వచ్చిన వెంటనే మలేరియా, రక్తనమూనాలు సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాపిడ్ డయగ్నస్టిక్ టెస్ట్ చేయించాలన్నారు. వీటి ప్రజ లకు అవ గాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫిసర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, డిఐఓ డాక్టర్ నాగేశ్వర్‌రావు, రాంబాబు, ప్రత్యూష, శ్రావణ్‌కుమార్, కమ్యూనిటి హెల్త్‌ఆఫిసర్ కృష్ణార్జున రావు, సబ్‌యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్, గోపిచంద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, పురుషోత్తం, ఫహిముద్దిన్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత

*కాజీపేట, ప్రభాతవార్త :*



కాజీపేట విద్యానగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలుర)లో గత విద్యా సంవత్సరంలో టెన్త్‌మెరిట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు సర్టిఫికెట్లను మాజీ సైనికుడు, ఆ పాఠశాల పూర్వ విద్యార్థి జీజేరావు అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం జి.సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గత విద్యా సంవత్సరంలో టెన్త్ మెరిట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జీజే రావు, ఆయన సతీమణిని పాఠశాల హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో హక్కు పత్రాలు, మంచినీటి వసతిపై మాట్లాడిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పోడు రైతుల హక్కు పత్రాల విషయమై, నియోజకవర్గానికి త్రాగునీటి సవతి కల్పించాలనే అంశంపై ప్రసంగించారు. 2014 నుండి 23 వరకు గత ప్రభుత్వం పోడు రైతులకు హక్కుపత్రాలు ఇచ్చి అట్టి భూముల్లో బోరులు బావులు తవ్వు కోవ డానికి అనుమతి ఇవ్వకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని హక్కుపత్రాలు ఉన్న రైతులందరికి బోరులు, బావులు వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గానికి త్రాగునీటి సమస్య ఉందని గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా పంపించే త్రాగునీరు నర్సంపేట నియోజకవర్గానికి అందడం లేదని వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామంలో ఉన్న డీఫ్లోరైడ్ ప్రాజెక్టును పునరుద్ధరిస్తే నియోజకవర్గ ప్రజలందరికి త్రాగునీరు అందించవచ్చని అన్నారు. ఇందుకోసం రూపాయలు ఆరు కోట్ల నుంచి 10 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అన్నారు. ఇందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ పోడు రైతుల విషయమై చర్చిస్తామని మంచినీటి పునరుద్ధరణ కోసం రూపాయలు పదికోట్లయినా మంజూరి చేస్తామని హామి ఇచ్చారు.

